RNI NO: TEL/TEL/2009/28544
తెలంగాణ & ఆంధ్రప్రదేశ్



# పీపుల్స్ డైరీ

సమగ్ర వార్తా దినపత్రిక
విలువలతో కూడిన నిఖార్సయిన జర్నలిజం

సంపుటి : 18
సంచిక : 116
Vol : 18
Issue : 116

Editor : KONDAPARTHI KIRAN
CELL : 9493019044

వరంగల్, బుధవారం 1 జూలై 2026
Warangal, Wednesday 1 July 2026

పేజీలు : 08
వెల రూ : 4-00

Pages : 08
Price : 4-00

WANTED
పీపుల్స్ డైరీ
దినపత్రిక తెలంగాణ & ఏపీలోని వివిధ జిల్లాల్లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
సెంటర్లు
◆ హనుమకొండ ◆ కరీంనగర్
◆ భూపాలపల్లి ◆ పెద్దపల్లి/రామగుండం
◆ జనగామ ◆ మహబూబాబాద్
◆ హైదరాబాద్ ◆ నిజామాబాద్
Cell : 9493019044
9618509859

# వందేళ్లలో మూడోసారి



- జూన్ నెలలో అత్యల్ప వర్షపాతం నమోదు
- ఎల్ నినో ఎఫెక్ట్‌తో జూన్‌లోనే కరువు ఛాయలు..
- ఈ ఏడాది జూన్‌లో 92.2 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు
- సాధారణంగా నమోదవ్వాల్సింది 157.7 మిల్లీ మీటర్లు
- జూలైపై రైతన్నల ఆశలు...

**పీపుల్స్‌డైరీ–హైదరాబాద్ :** గడిచిన వందేళ్లలో జూన్ నెలలో అత్యల్ప వర్షపాతం నమోదవ్వడం ఇది మూడోసారి. 1927 - 2026 మధ్య 2009లో 87.5 మిల్లీ మీటర్లు, 2014లో 92.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. మూడు అత్యల్ప వర్షపాతాలు కూడా ఇరవై ఏళ్లలోనే నమోదవ్వడం విశేషం. ముఖ్యంగా మధ్య భారతదేశంలో వర్షపాతం లోటు అత్యధికంగా 54 శాతం ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. ఈ లక్షణాలు అన్నీ చూస్తుంటే ఎల్‌నినో పరిస్థితులను చూయిస్తుందని నిపుణులు చెబుతున్నారు. భారత వాతావరణశాఖ గణాంకాల ప్రకారం జూన్ నెలలో 42 శాతం లోటు వర్షంపాతం నమోదైంది. 1927 - 2026 మధ్య జూన్‌లో ఇంత తక్కువ వర్షపాతం నమోదవ్వడం ఇది మూడోసారి. జూన్ నెలలో దేశవ్యాప్తంగా సాధారణంగా 157.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదవ్వాలి. కానీ ఇప్పటి వరకు కేవలం 92.2 మిల్లీ మీటర్ల వర్షపాతమే నమోదైంది. ఒకవేళ నెలాఖరు రోజున వర్షాలు కురిసినా 100 మిల్లీ మీటర్ల వద్దే ఆగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. దాంతో ఈ ఏడాది జూన్ నెలలోనే కరువు ఛాయలు కనిపిస్తున్నాయని, ఎల్‌నినో ప్రభావం (మిగతా 2లో...)






# విపత్తుల కోరల్లో చిన్నారులు


- ప్రమాదంలో భారతదేశ పసిప్రాయం...
- కోట్లాదిమంది చిన్నారులకు పొంచిఉన్న ముప్పు
- ఎండలు, కరువు, వాయుకాలుష్యాలే సవాళ్లు...
- యూనిసెఫ్ అంతర్జాతీయ నివేదిక కీలక హెచ్చరికలు

**పీపుల్స్‌డైరీ–వెబ్‌డెస్క్ :** ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు సృష్టిస్తోన్న విపత్తులు పసివాళ్ల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేస్తున్నాయి. ముఖ్యంగా భారతదేశంలో మారుతున్న పర్యావరణ పరిస్థితులు దేశంలోని కోట్లాది మంది చిన్నారుల మనుగడను, ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నట్లు ఐక్యరాజ్యసమితికి చెందిన అంతర్జాతీయ బాలల అత్యవసర నిధి తమ తాజా నివేదికలో స్పష్టం చేసిందని పీటీఐ వార్తా సంస్థ పేర్కొంది.

యూనిసెఫ్ విడుదల చేసిన 'చిల్డ్రన్స్ క్లైమేట్ రిస్క్ రిపోర్ట్ 2026' ప్రకారం.. భారతదేశంలో దాదాపు 8.93 కోట్ల మంది చిన్నారులు (మొత్తం పిల్లల జనాభాలో 20.95 శాతం మంది) తీవ్రమైన వడగాల్పుల బారిన పడే భౌగోళిక ప్రాంతాల్లో నివసిస్తున్నారు. అంతేకాదు, దేశంలోని 99.7 శాతం మంది పిల్లలు కనీసం ఏదో ఒక రకమైన వాతావరణ ఆధారిత పర్యావరణ (మిగతా 2లో...)

# అభివృద్ధి గోరంత.. ఖర్చు కొండంత..

## శాయంపేట పంచాయతీలో 'సర్పంచ్, ఉపసర్పంచ్'ల ఇష్టారాజ్యం!




- పరాకాష్టకు చేరిన ఏకపక్ష నిర్ణయాలు
- వార్డు సభ్యుల కండ్లుగప్పుతున్న వైనం!
- తీర్మానాలు లేకుండానే నిధుల డ్రా..
- డబ్బులు ఎటు పోతున్నాయో తెలియని దుస్థితి
- అధికారులకు ఫిర్యాదు చేసిన వార్డు మెంబర్లు

శాయంపేట, జూన్ 30 (పీపుల్స్ డైరీ) : శాయంపేట గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం, ఏకపక్ష నిర్ణయాలు పరాకాష్టకు చేరాయి. పంచాయతీ పాలకవర్గంలో సర్పంచ్, ఉపసర్పంచ్‌ల తీరు "నేనే రాజు.. నేనే మంత్రి" అన్న చందంగా తయారైందని వార్డు సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు ఎలాంటి సమాచారం లేకుండా, కనీసం వార్డు సభ్యుల ప్రమేయం లేకుండా నిధులు విడుదల చేసుకుంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

**తీర్మానాలు లేవు.. వివరాలూ లేవు!**

గ్రామ అభివృద్ధి పనుల నిమిత్తం విడుదలయ్యే నిధుల విషయంలో వార్డు సభ్యులను పూర్తిగా పక్కనబెట్టారు. ఏ పని కోసం నిధులు తీశారు? ఎంత విడుదలయ్యాయి? వాటిని ఎక్కడ, ఎలా ఖర్చు చేశారు? అనే కనీస వివరాలు కూడా వార్డు మెంబర్లకు చెప్పడం లేదు. పంచాయతీ (మిగతా 2లో...)



# పోచమ్మతల్లితో ఆటలా...

గణపురంలో శిథిలావస్థలో పోచమ్మ గుడి

- నాలుగేండ్లుగా వెక్కిరిస్తున్న నిర్లక్ష్యం...
- కమిటీ వేశారు... విరాళాలు సేకరించారు..
- మరి గుడి ఎందుకు కట్టలేదు..?



- సమీపిస్తున్న పోచమ్మ బోనాల పండుగ
- ఇంకా శిథిలావస్థలోనే గ్రామ దేవత ఆలయం
- నామమాత్రంగా మొరం ట్రిపులతో మమ అనిపించారు
- విరాళాల లెక్కలు ఎక్కడ..? నిర్మాణం ఎందుకు ఆగింది..?
- గ్రామస్థులు సంధిస్తున్న ప్రశ్నలు...

2వ పేజీలో..



# సొంతింటి కలపై రూల్స్ కత్తి...

- ఇందిరమ్మ ఇళ్లకు కొత్త నిబంధనలు
- ఆంక్షల అడ్డంకులతో ఇబ్బందులు...

కోదాడ, పీపుల్స్ డైరీ: ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఆంక్షలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లబ్ధిదారులు తమకు నచ్చిన విధంగా, అవసరాలకు అనుగుణంగా ఇళ్లు కట్టుకోకుండా అడ్డుకోవడం పట్ల పేదలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంతింటి కల నెరవేర్చుకుందామని ఆశపడిన వారికి ఈ నిబంధనలు తీవ్ర నిరాశను మిగులుస్తున్నాయి.

**స్లాబ్ విస్తీర్ణంలో ఆంక్షలు :** తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. అయితే, లబ్ధిదారులు అప్పులపాలు కాకుండా ఉండేందుకు... గృహనిర్మాణ శాఖ తాజాగా శ్లాబు పరిమాణంపై కొత్త నిబంధనలు తెరపైకి తెచ్చింది. ఇంటి శ్లాబు విస్తీర్ణం కచ్చితంగా (మిగతా 2లో...)

# కార్పొరేట్‌కు ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా..?

సామాన్యులకు చలానాలు... కార్పొరేట్‌కు మినహాయింపా..?

విశాల్ మార్ట్‌కు ప్రత్యేక చట్టమా..?

2లో



# అభివృద్ధి గోరంత.. ఖర్చు కొండంత


(మొదటి పేజీ తరువాయి)


రూల్స్ ప్రకారం నిధుల విడుదలకు పాలకవర్గ తీర్మానం తప్పనిసరి అయినప్పటికీ, తమ సంతకాలు లేకుండా, తమకు తెలియకుండానే నిధులు ఎలా డ్రా చేస్తున్నారని వార్డు సభ్యులు ప్రశ్నిస్తున్నారు. "గ్రామంలో జరిగింది గోరంత అభివృద్ధే.. కానీ కాగితాల్లో చూపిస్తున్న ఖర్చు మాత్రం కొండంత ఉంది. నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరపాలి." అంటూ వార్డు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

**అధికారులకు ఫిర్యాదు**

సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఏకపక్ష వైఖరిని నిరసిస్తూ శాయంపేట వార్డు సభ్యులంతా ఒకతాటిపైకి వచ్చారు. ఈ అక్రమాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారులకు వార్డుసభ్యులు ఫిర్యాదు చేశారు.







**వార్డు సభ్యుల డిమాండ్లు ఇవే:**

- ఇప్పటివరకు విడుదలైన నిధులు ఎంత? వాటిలో ఖర్చు చేసిన వివరాలు ఏంటి? అనే సంపూర్ణ లెక్కలను బహిర్గతం చేయాలి.
- ఇకపై వార్డు మెంబర్ల అనుమతి, అధికారిక తీర్మానం లేకుండా పంచాయతీ ఖాతా నుండి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయడానికి వీల్లేదు.
- వార్డుల వారీగా నిధుల కేటాయింపుల్లో పారదర్శకత పాటించాలి.
- సర్పంచ్, ఉపసర్పంచ్‌ల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేయకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని, ఉన్నతాధికారులు స్పందించి శాయంపేట పంచాయతీ నిధుల వ్యవహారంపై విచారణ జరపాలని వార్డు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# కార్పొరేట్‌కు ట్రాఫిక్ నిబంధనలు వర్తించవా..?

**సామాన్యులకు చలానాలు...**
**కార్పొరేట్‌కు మినహాయింపా..?**
**విశాల్ మార్ట్‌కు ప్రత్యేక చట్టమా..?**

**పీపుల్స్ డైరీ-కోదాడ :** పట్టణంలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన సామాన్య ప్రజలపై వెంటనే చర్యలు తీసుకునే పోలీసులు, కార్పొరేట్ షాపింగ్ మాల్స్ వద్ద మాత్రం ఎందుకు మౌనం పాటిస్తున్నారనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. పట్టణంలోని విశాల్ మార్ట్ వద్ద వినియోగదారుల కోసం సరైన పార్కింగ్ సదుపాయం లేకపోవడం వల్ల వాహనాలు రోడ్డుపైనే నిలిపివేయబడుతున్నాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రమాదాలకు అవకాశం పెరుగుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, షాపింగ్ మాల్ యాజమాన్యం రోడ్డుపై పార్క్ చేసిన వాహనాలను పోలీసులు తీసుకెళ్లినా మాకు సంబంధం లేదు. అనే బోర్డు ఏర్పాటు చేసి తమ బాధ్యతను తప్పించుకునే ప్రయత్నం చేస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలను ఆకర్షించి వ్యాపారం చేసే సంస్థ, వారి వాహనాల పార్కింగ్‌కు కనీస సౌకర్యం కల్పించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మరోవైపు పట్టణంలో చిన్న షాపుల వద్ద ఒక్కటి లేదా రెండు వాహనాలు నిలిపినా వెంటనే చలానాలు విధించే ట్రాఫిక్ పోలీసులు, విశాల్ మార్ట్ ముందు రోడ్డంతా వాహనాలతో నిండిపోయినా చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో "చట్టం అందరికీ సమానమా..? లేక కార్పొరేట్ సంస్థలకు వేర్వేరు నిబంధనలా..?" అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా రోడ్లపై పార్కింగ్ జరుగుతున్నా సంబంధిత అధికారులు ఇప్పటికీ చర్యలు తీసుకోకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజలు అడుగుతున్న ప్రశ్నలు**

- షాపింగ్ మాల్‌కు అనుమతులు ఇచ్చే సమయంలో పార్కింగ్ నిబంధనలు పరిశీలించారా..?
- వినియోగదారులకు పార్కింగ్ లేకుండా వ్యాపారం నిర్వహించేందుకు ఎలా అనుమతించారు..?
- చిన్న వ్యాపారులపై ఒకలా, కార్పొరేట్ సంస్థలపై మరోలా చట్టం అమలవుతోందా..?
- ట్రాఫిక్ సమస్యకు బాధ్యులు ఎవరు..?

**అధికారులు స్పందించాల్సిందే**

రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు వెంటనే తనిఖీలు నిర్వహించి, పార్కింగ్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై మాల్ మేనేజర్ ని సంప్రదించగా రోడ్డుపై వాహనాలు నిలిపితే మాల్ కు సంబంధం లేదని, తెలిపారు.



**ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు...**
**టాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి**

పట్టణంలో షాపింగ్ మాల్స్ ముందు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని లేనట్లయితే కఠిన చర్యలు తప్పవని తెలిపారు. వాహనదారులకు అంతరాయం కలగకుండా మాల్స్ యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు.

# యూరియా యాప్ వెంటనే రద్దు చేయాలి

- దమ్మపేటలో రైతుల నిరసన గళం
- ప్రభుత్వ విధానాలపై మండిపడ్డ రైతు సంఘాలు
- తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వినతిపత్రం సమర్పణ

దమ్మపేట, జూన్ 30(పీపుల్స్ డైరీ) : రైతాంగాన్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న యూరియా యాప్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం ( ఏ అయ్యు కేఎస్) డిమాండ్ చేసింది. ఈ మేరకు దమ్మపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించి, తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు.

ఈ సందర్భంగా సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకురాలు తోడం దుర్గమ్మ, అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు పందూరి వీరబాబు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నప్పటికీ రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువులు సరైన సమయంలో అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అరకొరగా కురిసిన వర్షాలతో రైతులు వేసిన విత్తనాలు మొలకెత్తక తీవ్ర నష్టాలు చవిచూస్తున్నారని, వర్షాభావ పరిస్థితుల కారణంగా ఖరీఫ్ సాగు ఆలస్యమైందని పేర్కొన్నారు. ఇదే సమయంలో యూరియా యాప్ కారణంగా రైతులకు అవసరమైన ఎరువులు అందక వ్యవసాయ పనులు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు.



రైతులకు అవసరమైన మేరకు బ్యాంకు రుణాలను తక్షణమే మంజూరు చేయాలని, కౌలు రైతులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులు జారీ చేసి, విత్తనాలు, ఎరువులు, సబ్సిడీలు, ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేంద్ర ప్రభుత్వం యూరియా, డీఏపీ, కాంప్లెక్స్ ఎరువుల ధరలను పెంచి రైతులపై అదనపు భారం మోపిందని విమర్శించారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించి, ఎరువులపై సబ్సిడీలను కొనసాగించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, అఖిలభారత ఐక్య రైతు సంఘం మండల అధ్యక్షుడు కుంజా కాంతారావు, నాయకులు పూజల సంజీవరావు, భద్రం, సున్నం జగన్, శీలం రాంబాబు, గంగాధర నాగమణి, కుప్పాల నాగరాజు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.అదనంగా "ప్రభుత్వ నిర్లక్ష్యానికి బలవుతున్న రైతాంగం", "యాప్‌లతో కాదు.. ఎరువులతో రైతుకు భరోసా ఇవ్వాలి .

# పోచమ్మ తల్లితో ఆటలా...!

**నిఘాటీం (భూపాలపల్లి జిల్లా) :**

*శిథిలమైన తన గూడును చూసుకుని పోచమ్మ తల్లి నిశ్శబ్దం కూడా ఒక ప్రశ్నగా మారింది... "నా కోసం ఇచ్చిన మాటలు ఎవరి మౌనంలో బందీ అయ్యాయి... అని పోచమ్మ తల్లి ఉగ్రరూపం దాల్చే సమయం ఆసన్నమైంది. "త్వరలో ఆలయం" అన్నారు... తోరణాలు కట్టిన మాటలు చెప్పారు... నాలుగేళ్లు గడిచిపోయినా ఒక్క ఇటుక కూడా పేర్చలేదు... దేవతకు గుడి కట్టడం అంటే రాళ్లు పేర్చడం కాదు... ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడం... విరాళాల లెక్క చెప్పడం... బాధ్యతను భుజాన మోసుకోవడం...! ప్రజల ప్రార్థన ఒక్కటే... రాజకీయ రంగులు కాదు... ప్రచార హడావుడి కాదు... మాటల మంటపాలు కాదు... మా గ్రామదేవతకు గౌరవంగా నిలిచే గుడి కావాలి...*

గణపురం మండల కేంద్రంలోని గ్రామదేవత ఊరు పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుంది..? నాలుగేళ్ల క్రితం ఘనంగా ప్రకటించిన ఆలయ నిర్మాణం ఎందుకు మధ్యలోనే ఆగిపోయింది..? గ్రామ ప్రజల నుంచి సేకరించిన విరాళాలు ఏమయ్యాయి..? కమిటీ ఇప్పుడు ఎందుకు నిశ్శబ్దంగా ఉంది..? అనే ప్రశ్నలు ప్రస్తుతం మండల కేంద్రంలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. ఒకప్పుడు గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచిన పోచమ్మ తల్లి ఆలయం నేడు శిథిలావస్థలో ఉండడం భక్తులను కలవరపెడుతోంది.

నాలుగు సంవత్సరాల క్రితం ఆలయంలోని పోచమ్మ తల్లి ముక్కుపుడకను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. అంతేకాకుండా ఆలయం కూడా పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో గ్రామంలోని అన్ని కులాల పెద్దలు, యువత, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు ఒకే వేదికపైకి వచ్చి ఆలయాన్ని పునర్నిర్మించాలని నిర్ణయించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి ఆలయ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా విరాళాల పుస్తకాలు ముద్రించి గ్రామ ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల్లోని దాతల నుంచి కూడా పెద్దఎత్తున విరాళాలు సేకరించారు. అప్పట్లో "త్వరలోనే నిర్మాణం ప్రారంభమవుతుంది.. అద్భుతమైన ఆలయం నిర్మిస్తాం" అని చెప్పిన హామీలు నేటికీ నెరవేరలేదు.

మరి ఆ కమిటీ ఏమైంది..? సేకరించిన విరాళాల పరిస్థితి ఏమిటి..? నిర్మాణం ఎందుకు నిలిచిపోయింది..? అనే ప్రశ్నలకు ఇప్పటి వరకు ఎలాంటి సమాధానం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగేళ్లుగా ఆలయ నిర్మాణం ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం వెనుక కారణాలేంటో ప్రజలకు తెలియజేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

ఇదిలా ఉండగా మరో రెండు నెలల్లో పోచమ్మ తల్లి బోనాల పండుగ (షురూ) ప్రారంభం కానుంది. ఇప్పటికే వర్షాకాలం ప్రారంభమైంది. శిథిలావస్థలో ఉన్న ఆలయం ఎప్పుడు కూలిపోతుందోనన్న భయం భక్తులను వెంటాడుతోంది. ప్రతి ఏడాది వేలాది మంది భక్తులు వచ్చే పోచమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తారు. జాతరకు ముందు కూడా ఆలయ నిర్మాణం పూర్తి కాకపోవడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది..? అని ప్రశ్నిస్తున్నారు.

గ్రామస్థుల ఆరోపణల ప్రకారం, ఆలయ నిర్మాణం ప్రారంభించినట్లు చూపించేందుకు నామమాత్రంగా కొన్ని మొరం ట్రిప్పులు పోయించి పనులు మొదలైనట్లు హడావుడి చేశారే తప్ప, ఆ తర్వాత ఒక్క ఇటుక కూడా వేయలేదని విమర్శిస్తున్నారు. కేవలం ప్రచారానికే పరిమితమై, నిర్మాణాన్ని గాలికొదిలేశారని ఆరోపిస్తున్నారు.



గ్రామదేవత ఆలయం నిర్మాణానికి ప్రజలు ఇచ్చిన విరాళాల లెక్కలు ఎక్కడ..? నిర్మాణ బాధ్యత తీసుకున్న కమిటీ ఇప్పుడు ఎందుకు స్పందించడం లేదు..? గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, గ్రామ పెద్దలు ఎందుకు మౌనం వహిస్తున్నారు..? అని గ్రామస్థులు నిలదీస్తున్నారు.

గ్రామదేవత పోచమ్మ తల్లి అనుగ్రహంతోనే గ్రామం సుభిక్షంగా ఉంటుందని విశ్వసించే ప్రజలు, ఇప్పటికైనా కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు ఒకే వేదికపైకి వచ్చి ఆలయ నిర్మాణాన్ని వెంటనే పునఃప్రారంభించాలని కోరుతున్నారు. ఈ జాతరకైనా పోచమ్మ తల్లి కొత్త ఆలయంలో కొలువుదీరుతుందా..? లేక మరోసారి హామీలకే పరిమితమవుతుందా..? అనే ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఇప్పుడు సంబంధిత వారిపైనే ఉందని గ్రామస్థులు స్పష్టం చేస్తున్నారు.


**పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి మోక్షమెప్పుడో..!**
కమిటీ ఏర్పాటు చేసి రెండేళ్లు పూర్తి - గుడి నిర్మాణం చేపట్టాలంటున్న మండల ప్రజలు

గతంలో పీపుల్స్‌డైరీ దినపత్రికలో ప్రచురితమైన కథనం...



# విపత్తుల కోరల్లో చిన్నారులు

(మొదటి పేజీ తరువాయి)

విపత్తు ముప్పు పరిధిలోనే బతుకులీడుస్తున్నారని ఈ అంతర్జాతీయ నివేదిక హెచ్చరించింది.



యూనిసెఫ్ గ్లోబల్ చైల్డ్ హజార్డ్ డేటాబేస్ ఆధారంగా విడుదలైన ఈ నివేదికలో భారతదేశానికి సంబంధించి పలు దిగ్భ్రాంతికరమైన వాస్తవాలు వెలుగుచూశాయి. వాతావరణ విపత్తుల తీవ్రత ఆధారంగా లెక్కించే స్కోరింగ్‌లో.. 'తీవ్రమైన ఎండల' విభాగంలో భారతదేశానికి 10 కి 10 (గరిష్ట) స్కోరు నమోదైంది. అంటే ప్రపంచంలోనే అత్యధికంగా ఎండల తీవ్రతకు గురవుతున్న బాలలు భారత్‌లోనే ఉన్నారు. మరోవైపు, దేశంలో దాదాపు 39.2 కోట్ల మంది బాలలు (సుమారు 92%) విపరీతమైన ఉష్ణోగ్రతల మధ్య జీవిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో పాటు కరవు కూడా భారతీయ పిల్లల ఆహార భద్రతను, పౌష్టికాహారాన్ని తీవ్రంగా దెబ్బతీస్తోందని నివేదిక పేర్కొంది. కరవు ముప్పులో భారత్ సాధించిన స్కోరు 8.84గా ఉంది.

**ఒకేసారి పలకరిస్తున్న మూడు విపత్తులు!**

నివేదికలోని అంశాల ప్రకారం.. భారతదేశంలోని బాలలు కేవలం ఒకే ఒక పర్యావరణ ముప్పుతో కాకుండా, ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్న పలు విపత్తులను ఒకేసారి ఎదుర్కొంటున్నారు. దేశంలోని సుమారు 55 శాతం మంది పిల్లలు (23.4 కోట్ల మంది కంటే ఎక్కువ) ఒకే సమయంలో కనీసం మూడు రకాల వాతావరణ ముప్పుల (ఉదాహరణకు: తీవ్రమైన ఎండలు, కరవు, వాయు కాలుష్యం) నడుమ బతుకుతున్నారు. భారతదేశంలో వాయు కాలుష్యం సైతం పిల్లల శ్వాసకోశ ఆరోగ్యాన్ని హరిస్తోంది. ఈ విభాగంలో దేశానికి 9.94 స్కోరు రావడం ఇక్కడి వాయు నాణ్యత స్థితికి అద్దం పడుతోంది. 'ఎక్స్‌పోజర్' అంటే ఏమిటి? ఈ నివేదిక ప్రకారం ఒక బాలుడు లేదా బాలిక ఒక నిర్దిష్ట పర్యావరణ విపత్తు సంభవించే భౌగోళిక ప్రాంతంలో నివసిస్తుంటే, వారిని ఆ ముప్పునకు "గురవుతున్నట్లు" లెక్కిస్తారు. 'ఎక్స్‌పోజర్' అంటే సదరు విపత్తు వల్ల ఆ పిల్లాడికి అప్పటికే శారీరక హాని జరిగిందని కానీ, లేదా ఆ విపత్తు అప్పుడే సంభవించిందని కానీ అర్థం కాదు. కానీ భవిష్యత్తులో ఆ ప్రమాదం జరిగే అవకాశం అత్యధికంగా ఉందని అర్థం.

# వందేళ్లలో మూడోసారి....

(మొదటి పేజీ తరువాయి)

అప్పుడే మొదలైందా అని అందరూ అనుకుంటున్నారు.

గత శతాబ్దంలో జూన్ నెలలో 92.2 మిల్లీ మీటర్ల కంటే తక్కువ వర్షపాతం రెండు సార్లు నమోదైంది. 2009లో 87.5 మిల్లీ మీటర్లు, 2014లో 92.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఈ రెండూ కూడా గత 20 ఏళ్లలోనే రావడం గమనార్హం. దీన్ని బట్టి వర్షపాతం ఏటికేడు తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ లోటు వర్షపాతం నమోదైనా అత్యధిక లోటు మాత్రం మధ్య భారతదేశంలోనే. మధ్య భారతంలో 54 శాతం లోటు ఉంటే.. తూర్పు, ఈశాన్య భారతంలో 41 శాతం లోటు, వాయువ్య భారతంలో 30 శాతం లోటు, దక్షిణ భారతంలో 28 శాతం లోటు వర్షపాతం నమోదైందని వాతావరణ శాఖ వెల్లడించింది. దేశంలోని నాలుగు ప్రధాన ప్రాంతాల్లో ఒకేసారి ఇంత భారీ వర్షాభావం నమోదవడం అరుదైన విషయమని వాతావరణ శాఖ నిపుణులు చెబుతున్నారు.

# సొంతింటి కలపై రూల్స్ కత్తి...

(మొదటి పేజీ తరువాయి)

500 నుంచి 750 చదరపు అడుగుల మధ్య మాత్రమే ఉండాలని స్పష్టం చేసింది. స్లాబ్ ముందు వైపు 3 అడుగులు, మిగతా వైపులా కేవలం 1 అడుగు మాత్రమే పొడిగింపు (ప్రొజెక్షన్) ఉండాలని ఆదేశించింది.

**నీరుగారుతున్న పేదోడి ఆశలు**


ప్రభుత్వం ఇస్తున్న ఈ పరిమితులపై లబ్ధిదారుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. తమ స్థలానికి, కుటుంబ అవసరాలకు తగినట్లుగా ప్లాన్ చేసుకుని.. అదనపు స్థలంలో అప్పులు చేసైనా ఇల్లు నిర్మించుకుందామని అనుకున్న పేదలకు ఈ రూల్స్ పెద్ద షాక్‌గా మారాయి. పల్లెల్లో, పట్టణాల్లో వాన, ఎండల నుంచి రక్షణగా ఎక్కువ శ్లాబులు వేసుకోవాలని భావిస్తే.. ప్రభుత్వ అధికారులు దీన్ని అడ్డుకోవడం, చెప్పినట్లు వినకపోతే బిల్లులు నిలిపివేస్తామని హెచ్చరించడంపై స్థానికులు మండిపడుతున్నారు.

**లబ్ధిదారుల ఆవేదన**

పరిసర ప్రాంతాల్లో చాలా మంది పేదలు తమకున్న అరకొర స్థలంలోనే పక్కా ఇల్లు నిర్మించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. మేస్త్రీలు, స్థానిక అవసరాల మేరకు శ్లాబు విస్తీర్ణం పెంచుకుంటేనే ఇల్లు సౌకర్యవంతంగా ఉంటుందని లబ్ధిదారులు చెబుతున్నారు. కానీ, ప్రభుత్వం అదనపు శ్లాబులు వేయొద్దని, కిటికీలకు సన్‌షేడ్లు మాత్రమే వాడుకోవాలని కండిషన్లు పెట్టడం పేదవాడి సొంతింటి కలపై ఆంక్షలు విధించడమేనని స్థానిక ప్రజా సంఘాలు, లబ్ధిదారులు విమర్శిస్తున్నారు. ప్రభుత్వం పేదవాడి మనోభావాలను గుర్తించి, కఠిన నిబంధనలను సడలించి, లబ్ధిదారులకు స్వేచ్ఛనివ్వాలని డిమాండ్ చేస్తున్నారుజ

# బెట్టింగ్ యాప్ మోజు..

- రూ.3.50 లక్షలు పోగొట్టుకుని అదృశ్యం
- కుటుంబ కలహాల భయంతో ఇంటి నుంచి వెళ్లిపోయిన వ్యక్తి
- కేసు నమోదు చేసి గాలింపులు చేస్తున్న పోలీసులు



దమ్మపేట జూన్ 30 (పీపుల్స్ డైరీ) : ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల మోజు మరో కుటుంబాన్ని ఆందోళనలోకి నెట్టింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నాచారం గ్రామానికి చెందిన మిద్దె సత్యనారాయణ (50), గౌడ కులానికి చెందిన వ్యక్తి, ఒక ఆన్‌లైన్ బెట్టింగ్ వెబ్‌సైట్‌లో భారీ మొత్తంలో డబ్బులు పెట్టుబడి పెట్టి నష్టపోయిన ఘటన కలకలం రేపుతోంది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం, సత్యనారాయణ సుమారు రూ.3.50 లక్షల వరకు ఆన్‌లైన్ బెట్టింగ్‌లో పెట్టుబడి పెట్టగా, మొత్తం డబ్బు నష్టపోయినట్లు తెలిసింది. ఈ విషయం ఇంట్లో తెలిసితే తీవ్ర కుటుంబ కలహాలు తలెత్తుతాయనే భయంతో ఆయన తీవ్ర మానసిక ఆందోళనకు గురైనట్లు సమాచారం.

ఈ నెల 27వ తేదీ ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన సత్యనారాయణ, వ్యక్తిగత ఖర్చుల నిమిత్తం రూ.50 వేల నగదు తీసుకుని వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. అతని కుమారుడు మిద్దె మణికంటేశ్వర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సత్యనారాయణ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

**బెట్టింగ్ యాప్‌లు.. కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తున్న మాయాజాలం**

అతి తక్కువ సమయంలో అధిక లాభాలు వస్తాయనే ఆశతో ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడుతున్న పలువురు ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, కుటుంబాలను కూడా సంక్షోభంలోకి నెడుతున్నారు. ఇటువంటి యాప్‌ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. మిద్దె సత్యనారాయణ ఆచూకీ తెలిసిన వారు సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

పీపుల్స్ డైరీ
వరంగల్
బుధవారం, 1 జూలై 2026
సంపుటి : 18, సంచిక : 116


# హత్య కేసును ఛేదించిన పోలీసులు.. నిందితుడు అరెస్ట్

- హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్, రక్తపు మరకలున్న దుస్తులు, సెల్‌ఫోన్, మోటార్‌సైకిల్ స్వాధీనం



**జమ్మికుంట జూన్ 30 పీపుల్స్ డైరీ :** ఇటీవల సంచలనం సృష్టించిన హత్య కేసును పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేశారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు మడిపెల్లి గ్రామానికి చెందిన గంగారపు మహేష్ (40)ను అతని నివాసంలో అదుపులోకి తీసుకొని విచారించగా, హత్య చేసినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. విచారణలో నిందితుడు వెల్లడించిన వివరాల ప్రకారం.. తన వ్యవసాయ భూమి సమీపంలో కౌలుకు వ్యవసాయం చేస్తున్న ఓ వివాహిత మహిళతో తనకు సన్నిహిత పరిచయం ఏర్పడిందని తెలిపాడు. ఇదే సమయంలో మృతుడు పైతరి మొగిలి ఆ మహిళపై అత్యాచార యత్నానికి పాల్పడటంతో తానే ఆమెకు అండగా నిలిచి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయించినట్లు పేర్కొన్నాడు. ఆ కేసులో జైలుకు వెళ్లి విడుదలైన తర్వాత మృతుడు తనను తరచూ అవమానిస్తూ, దూషిస్తూ, రెచ్చగొట్టే విధంగా ప్రవర్తించేవాడని తెలిపాడు. ఈ ఘటనల కారణంగా రెండు కుటుంబాల్లో తీవ్ర విభేదాలు తలెత్తాయని, అందుకు మృతుడే కారణమని భావించి కక్ష పెంచుకుని హత్యకు పథకం రచించినట్లు ఒప్పుకున్నాడు. ఈ నెల 27న పీర్ల పండుగ సందర్భంగా మడిపెల్లి గ్రామానికి వచ్చిన మృతుడిని గమనించిన నిందితుడు, ముందస్తుగా యూట్యూబ్‌లో హత్యలకు సంబంధించిన వీడియోలు, ఆయుధాల తయారీ విధానాలపై శోధించినట్లు వెల్లడించాడు. అనంతరం ఇంటి నుంచి ఇనుప రాడ్ తీసుకుని, తన వ్యవసాయ భూమి సమీపంలోని అంకుశాపూర్ వెళ్లే దారిలో మద్యం సేవిస్తూ మృతుడి కోసం వేచి ఉన్నట్లు తెలిపాడు. అదే రోజు రాత్రి సుమారు 11.45 గంటలకు మడిపెల్లి గ్రామ శివారులో అంకుశాపూర్ రోడ్డుపై సైకిల్‌పై వెళ్తున్న మృతుడిపై వెనుక నుంచి ఇనుప రాడ్‌తో తల వెనుక భాగంలో బలంగా దాడి చేశాడు. మృతుడు కిందపడిపోయిన అనంతరం తల, ముఖంపై విచక్షణారహితంగా పలుమార్లు దాడి చేసి మృతి చెందినట్లు నిర్ధారించుకుని అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు వివరించాడు. అనంతరం హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్‌ను తన వ్యవసాయ బావి సమీపంలో పడేసి, ఇంటికి వెళ్లి రక్తపు మరకలున్న దుస్తులు మార్చుకున్నట్లు తెలిపాడు. నిందితుడి చూపిన ఆధారాల మేరకు పోలీసులు హత్యకు ఉపయోగించిన ఇనుప రాడ్, రక్తపు మరకలున్న లుంగీ, నలుపు రంగు ఫుల్‌హ్యాండ్స్ టీ-షర్ట్, హత్యకు ముందు యూట్యూబ్‌లో శోధనలు చేసిన మోటరోలా ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్‌తో పాటు ఘటనలో ఉపయోగించిన హీరో ప్యాషన్ ప్రో మోటార్‌సైకిల్ (నంబర్: TS-02-FG-3054)ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు వెల్లడిస్తూ, నిందితుడిని కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలిపారు.

# ఏం ఆర్ ఐ,,యంత్రం జిల్లా ప్రజలకు వరం-ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం

- భూపాలపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రిలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఎంఆర్ఐ యంత్రం ప్రారంభం-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,



**భూపాలపల్లి జూన్ 30 పీపుల్స్ డైరీ :** భూపాలపల్లి జిల్లా ప్రజలకు గొప్ప ఏం ఆర్ ఐ, యంత్రం గొప్ప వరంగా పని చేస్తుందని ప్రజా ప్రభుత్వానికి నిదర్శనం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు మంగళవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏం ఆర్ ఐ యంత్రాన్ని ఏర్పాటు చేయగా అత్యాధునిక ఎంఆర్ఐ యంత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాద్ నుండి వర్చువల్ విధానంలో ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ శ్రీ రాహుల్ శర్మ, పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి,లాంఛనంగా ప్రారంభించగానే జిల్లా ఆసుపత్రిలో హర్షధ్వానాలు మిన్నంటాయి. నీలం రంగు బెలూన్లతో అలంకరించిన ఎంఆర్ఐ కేంద్రం వద్ద పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం "10 ఏళ్ల అధికారంలో ఉన్న బి ఆర్ ఎస్ పాలకులకు వంద పడకల జిల్లా ఆసుపత్రికి ఒక సిటీ స్కానింగ్, ఒక సిటీ ఎంఆర్ఐ మిషన్ తేవాలన్న ఆలోచన కూడా రాలేదు. ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసి వ్యక్తిగత లాభాల కోసమే పాకులాడారు తప్ప ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోలేదు ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి, చొరవతో, సీఎస్ సహకారంతో జిల్లాకు ఎంఆర్ఐ సదుపాయం వచ్చిందన్నారు. ఇది ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనం" అని ఘాటుగా విమర్శించారు.

**జిల్లా ప్రజలకు వరం:**

ఇప్పటివరకు ఎంఆర్ఐ స్కానింగ్ కోసం వరంగల్, కరీంనగర్ వంటి నగరాలకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు ఏం ఆర్ ఐ స్కానింగ్ చేసుకోవాల్సిన దుస్థితి జిల్లా ప్రజలకు తప్పిందన్నారు. ఇకపై పేద, మధ్యతరగతి రోగులకు స్థానికంగానే ఉచితంగా అత్యాధునిక ఎంఆర్ఐ సేవలు అందుబాటులోకి వచ్చాయి. సీఎం చేతుల మీదుగా, రాష్ట్ర సీఎస్ సమక్షంలో ప్రారంభం కావడంతో జిల్లా ప్రభుత్వాసుపత్రికి మహర్దశ పట్టిందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్ఓ, ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యాధికారులు, సిబ్బంది, ప్రజాప్రతి నిధులు భారీగా పాల్గొన్నారు.

# శిథిలావస్థలో ప్రభుత్వ కార్యాలయాలు..మరమ్మతులకు నోచుకోని ఆఫీసులు

- వర్షం పడిందంటే పరదాలు కప్పాల్సిందే
- పట్టించుకోనీ నాయకులు ,అధికారులు



**రేగొండ జూన్ 30 పీపుల్స్ డైరీ :** రేగొండ మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. తహసిల్దార్ కార్యాలయం పరిస్థితి దారుణంగా ఉంది. ఈ కార్యాలయంలో పై కప్పు ఎక్కడిక్కడ పెచ్చులు ఊడిపోతున్నాయి కంప్యూటర్ గది, తహసిల్దార్ గది, దస్తావేజులు భద్రపరచిన గది. పై కప్పు పెచ్చులు ఊడిపోయి చిన్నపాటి వర్షానికి కూడా కార్యలయం లోపలికి వర్షపు నీరు చేరి ఫైల్స్ పూర్తిగా తడచిపోతున్నాయి. కంప్యూటర్ రూమ్ లో కూడా అదే పరిస్థితి ఇంక వేసవి కాలంలో ఉక్క పోతకు తట్టుకోలేక పోతున్నామని పని చేయలేక పోతున్నామని సబ్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడితే ఎలాంటి పనులు జరగడం లేదని భవనం పై పెచ్చులు ఊడి పోయి వర్షపు నీరు కారుతూ కంప్యూటర్ లమీద పడుతోందని తహసిల్దార్ సిబ్బంది చెబుతున్నారు. దీంతో పాములు కార్యాలయంలో తిరుగుతూన్నాయని కార్యాలయంలో బాత్రూం పూర్తిగా శిథిలమై దుర్వాసన లేస్తోంది. కార్యాలయ బయటి పక్కన గోడలు కూడా పూర్తిగా నెర్రెలు వచ్చాయి. వర్షపాత సూచిక కూడా పని చేయడం లేదు తహసిల్దార్ కార్యాలయనికి వచ్చే ప్రజలకు నిలువ నీడ కూడా లేదు .అలాగే తహసీల్దారు కార్యాలయంలో వీఆర్వోల గది కూడా మొత్తం నెర్రెలు చీలింది. కార్యాలయం చిన్నది కావడంతో వీఆర్వోలకు ఇబ్బందిగా మారింది. ఈ భవనాలు ఎప్పుడు కూలుతాయోనని అధికారులు, సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి.. కొత్త భవనాలను మంజూరు చేయించాలని సిబ్బంది, ప్రజలు కోరుతున్నారు. అలాగే మండల పరిధిలోనీ మండల పరిషత్ కార్యాలయం మరి అధ్వాన్నంగా తయారైంది గత 25 సంవత్సరాల క్రితం నిర్మించిన పరిషత్ కార్యాలయం కిటికీలు తలుపులు పూర్తిగా ఎక్కడిక్కడ రాలిపోతున్నాయి. ఏం ఆర్ ఈ జీ ఎస్ కార్యాలయం,వెలుగు కార్యాలయలు కూడా పూర్తిగా శిథిలమైపోతున్న నాయకులు అధికారులు పట్టించుకోవడం లేదు ..

**భవనాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

ఇటివల రేగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు పరిశీలించిన జిల్లా కలెక్టర్ పరిశీలనలో బాగంగా తహసిల్దార్ కార్యాలయ దుస్తితి అడిగి తెలుసుకున్నారు. భావనల పరిస్థితి సిబ్బంది పడుతున్న బాధలు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ కు తహసిల్దార్ శ్వేత రావు, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు వివరించారు.. మండల కేంద్రంలో తాత్కాలిక భవనాలు చూడాలని నూతన భవనాలు నిర్మించే వరకు కార్యాలయం మార్చుకోవాలని తెలిపారు.

# పదవి విరమణ పొందిన గోరి కొత్తపల్లి ఎస్సై, ఎండి.షాఖాన్

- వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి ..
- కుటుంబానికి సమయాన్ని కేటాయించాలి : జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్,



**భూపాలపల్లి జూన్ 30 పీపుల్స్ డైరీ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ విభాగంలో సుదీర్ఘకాలం పాటు కర్తవ్యనిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన పోలీస్ అధికారులను పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, హాజరై రిటైర్డ్ అధికారులను అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు సేవలు అత్యంత కఠినమైనవని, కుటుంబ సౌకర్యాలను పక్కనబెట్టి సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రత్యేకత అని పేర్కొన్నారు. అనేక ఒత్తిడులు, సవాళ్ల మధ్య విధులను సమర్థవంతంగా నిర్వహించిన రిటైర్డ్ అధికారుల సేవలు ప్రశంసనీయమని తెలిపారు. పదవీ విరమణ అనంతరం ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుటుంబ సభ్యులతో మరింత సమయం గడుపుతూ ఆనందకరమైన జీవితం గడపాలని సూచించారు సన్మానితులైన అధికారులు :ఎండి. షాఖాన్- ఎస్సై,2 గోరి కొత్తపల్లి భూపాలపల్లి జిల్లా. పులియాల రాజిరెడ్డి ఎస్సై , పిసిఆర్, భూపాలపల్లి పోలీస్ కార్యాలయం. రాజారపు వెంకట రత్నం-ఏఎస్ఐ, మొగుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ ఈ సందర్భం గా రిటైర్డ్ అధికారులకు వారి కుటుంబ సభ్యుల కు శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి వారి విశిష్ట సేవలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్,అడ్మిన్ ఆర్ఐ రత్నం,రిటైర్డ్ అధికారుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సన్మాన కార్యక్రమం ద్వారా పదవీ విరమణ పొందిన పోలీస్ సిబ్బందికి గౌరవం లభించడమే కాకుండా, ప్రస్తుత పోలీస్ సిబ్బందికి కూడా ఇది ప్రేరణగా నిలుస్తుందని అధికారులు అభిప్రా యపడ్డారు.

# అంకిరెడ్డిపల్లిలో తీవ్ర తాగునీటి కొరత



మేడ్చల్ జూన్ 30 (పిపుల్స్ డైరీ): కీసర డివిజన్ పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో తాగునీటి సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది. గ్రామంలోని పలు కాలనీలకు గత కొన్ని రోజులుగా సక్రమంగా తాగునీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీస నిత్యావసరాలకు కూడా నీరు అందక కుటుంబాలు అవస్థలు పడుతున్నాయని గ్రామస్థులు వాపోతున్నారు. నీటి కోసం మహిళలు, వృద్ధులు బిందెలతో గంటల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ ట్యాంకర్ల ద్వారా కూడా సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రైవేట్ ట్యాంకర్లను ఆశ్రయించాల్సి వస్తోందని, దీంతో అదనపు ఆర్థిక భారం పడుతోందని వారు తెలిపారు. ఈ సమస్యపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆరోపించారు. సమస్య తీవ్రతను అధికారులు గుర్తించి వెంటనే స్పందించాల్సిన అవసరం ఉన్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి తక్షణమే తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని, అవసరమైన ప్రాంతాలకు అదనపు ట్యాంకర్ల ద్వారా నీటిని అందించాలని గ్రామస్థులు ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను కోరుతున్నారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే కాలి బిందెలతో నిరసన చేపట్టడంతో పాటు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# మడిపల్లిలో ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన శిబిరం



**హసన్‌పర్తి, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** మడిపల్లి గ్రామంలో వరంగల్ డీసీసీ బ్యాంక్ హసన్‌పర్తి శాఖ ఆధ్వర్యంలో ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యత శిబిరం (ఎఫ్‌డీఎల్‌సీ) నిర్వహించారు. నాబార్డ్ ఆర్థిక సహకారంతో గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులకు బ్యాంకింగ్ సేవలు, పొదుపు, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీసీ బ్యాంక్ హసన్‌పర్తి శాఖ మేనేజర్ కస్తూరి వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం పొదుపు అలవాటు పెంపొందించుకోవాలని సూచించారు. డిజిటల్ బ్యాంకింగ్ సేవలను జాగ్రత్తగా వినియోగించుకోవాలని, సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. టర్మ్ ఇన్సూరెన్స్, డిపాజిట్ పథకాలు, లాకర్ సదుపాయం, రైతులు, మహిళలకు అందుబాటులో ఉన్న బ్యాంకింగ్ సేవలను వివరించారు. కార్యక్రమానికి మడిపల్లి సర్పంచ్ బుర్ర రంజిత్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై బ్యాంకింగ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పిఏసిఎస్ హసన్‌పర్తి డైరెక్టర్ రమేశ్ మాట్లాడుతూ సహకార బ్యాంకులు అందిస్తున్న సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ హసన్‌పర్తి సెక్రటరీ సింగిరెడ్డి శ్రీనివాస్, సొసైటీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పీహెచ్‌డీ పట్టా పొందిన అనూషకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అభినందనలు



**హసన్‌పర్తి, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** హసన్‌పర్తి మండలం జయగిరి గ్రామానికి చెందిన రేణుకుంట్ల అనూష ప్రతిష్టాత్మక ఐఐటీ ఇండోర్ నుంచి సోషియాలజీలో డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టా పొందిన సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అనూషను అభినందించి, శాలువాతో సత్కరించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ విలువల స్ఫూర్తితో ఉన్నత విద్యలో రాణించి పీహెచ్‌డీ సాధించడం అభినందనీయమని అన్నారు. ఆమెకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రతిమను అందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామానికి చెందిన యువతి ప్రతిష్టాత్మక సంస్థ నుంచి డాక్టరేట్ సాధించడం గర్వకారణమని, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**వార్షిక తనిఖీల్లో భాగంగా కాటారం పోలీస్ స్టేషన్ మరియు సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ**



**భూపాలపల్లి జూన్ 30 పీపుల్స్ డైరీ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, వార్షిక తనిఖీల్లో భాగంగా కాటారం పోలీస్ స్టేషన్ సబ్ డివిజన్ పోలీస్ ఆఫీస్ కార్యాలయాన్ని సందర్శించి సమగ్ర తనిఖీ నిర్వహించారు. జిల్లాలో పోలీస్ వ్యవస్థ పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యక్ష అవగాహన పొందడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా "వన మహోత్సవం" కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్క నాటి, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం స్టేషన్ పరిశుభ్రత, పరిసరాల నిర్వహణ, రికార్డుల నిర్వహణ విధానం, సిబ్బంది విధి నిర్వహణను పరిశీలించారు. స్టేషన్‌లో నమోదైన కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల పరిష్కారంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పిస్తూ, వారి సమస్యలను వేగవంతంగా, పారదర్శకంగా పరిష్కరించే విధంగా సేవలు అందించాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రజల్లో పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించడం ప్రధాన లక్ష్యమని ఎస్పీ, పేర్కొన్నారు.

# వి.హనుమంతరావును పరామర్శించిన తుడుం శ్రీనివాస్



**మేడ్చల్ జూన్ 30(పీపుల్స్ డైరీ):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వి. హనుమంతరావు అస్వస్థతకు గురై ఖైరతాబాద్‌లోని ఎఐఎన్ యు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కీసర గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యులు, సామాజిక సేవా కార్యకర్త తుడుం శ్రీనివాస్ మంగళవారం ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా వి. హనుమంతరావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న తుడుం శ్రీనివాస్, ఆయన త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెబుతూ, వైద్యులు అందిస్తున్న చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ప్రజా జీవితంలో విశేష సేవలందిస్తున్న వి. హనుమంతరావు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని తిరిగి ప్రజాసేవలో చురుకుగా పాల్గొనాలని తుడుం శ్రీనివాస్ ఆకాంక్షించారు.

## ప్రతి ఒక్కరూ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: జాకట్ ప్రేమ్ దాస్



**మేడ్చల్, జూన్ 30(పీపుల్స్ డైరీ):-** మేడ్చల్ సర్కిల్ పరిధిలోని సైబరాబాద్ కార్పొరేషన్‌లోని అత్వెల్లి 16వ బూత్‌లో మంగళవారం బీఎల్ఓ అధికారి ఆధ్వర్యంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు జాకట్ ప్రేమ్ దాస్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ తమ సమయాన్ని కేటాయించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఓటు హక్కును పరిరక్షించుకోవడానికి ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని తీసుకుని పూర్తి వివరాలతో నింపి సంబంధిత బీఎల్ఓ అధికారికి అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ బూత్ అధ్యక్షుడు సురేష్ కుమార్, కాలనీ అధ్యక్షుడు మల్లారెడ్డి, శ్రీరాములు, కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలి



అదనపు కలెక్టర్ కి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

**ఏటూరు నాగారం జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** మధ్యాహ్న భోజన వంట కార్మికుల పాత బకాయిలను వెంటనే విడుదల చేయాలని,సెంట్రలైజ్డ్ కిచెన్ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు.ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం డీఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు ధరలు పెంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా వంట కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ముత్యాల రాజు,సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం భారతి జిల్లా ఉపాధ్యక్షురాలు పోరెడ్డి ప్రమీల, ,గున్నాల రాజకుమారి, సామ సమ్మక్క తదితరులు పాల్గొన్నారు.

## నూతన సి ఐ జి.సూర్య ప్రకాష్ నిశాలువతో సన్మానించిన మండల కాంగ్రెస్ పార్టీ బృందం



**ఏటూరు నాగారం జూన్ 30 (పీపుల్స్ డైరీ) :**నూతనంగా స్థానిక సీఐగా బాధ్యతలు చేపట్టిన సూర్య ప్రకాష్ ని స్థానిక కాంగ్రెస్ నాయకులు చాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సిఐతో శాంతి భద్రతలపై నాయకులు చర్చించారు. ములుగు జిల్లా ఆత్మ కమిటీ చైర్మన్ చిటమట రఘు నూతన బాధ్యతల్లో విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, ఏటూరునాగారం మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ తరపున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ, సమస్యల పరిష్కారంలో పోలీస్ శాఖ ప్రజలకు మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, గ్రామ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, ప్రజాప్రతినిధులు,మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల బలోపేతానికి రైతుల భాగస్వామ్యం కీలకం



**మేడ్చల్, జూన్ 30(పీపుల్స్ డైరీ):-** రాష్ట్రవ్యాప్తంగా జూన్ 29 నుంచి జూలై 6 వరకు నిర్వహిస్తున్న సహకార వారోత్సవాల సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాలోని ఆల్వాల్‌లో సిండికేట్ ఫార్మర్స్ సర్వీస్ కోఆపరేటివ్ సంఘం ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సహకార సంఘాల ద్వారా రైతులకు అందుబాటులో ఉన్న సేవలు, పథకాలు, సభ్యత్వం వల్ల కలిగే ప్రయోజనాలపై ఈ కార్యక్రమంలో విస్తృతంగా చర్చించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్ శ్రీమతి ఆర్. సురేఖ రాణి మాట్లాడుతూ, సహకార వ్యవస్థ గ్రామీణ ఆర్థికాభివృద్ధికి వెన్నెముక వంటిదని అన్నారు. సహకార సంఘాల నియమాలు, చట్టాలను ప్రతి సభ్యుడు తెలుసుకుని వాటిని పాటించాలని సూచించారు. రైతులకు ప్రభుత్వం, సహకార శాఖ ద్వారా అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రైతు ఉత్పత్తిదారుల సంస్థలు రైతుల ఆదాయాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొంటూ, సభ్యత్వ నమోదును మరింత వేగవంతం చేయాలని కోరారు. ఎక్కువ మంది రైతులు సభ్యులుగా చేరడం ద్వారా సమిష్టి మార్కెటింగ్, ఆధునిక వ్యవసాయ సాంకేతికత, ఆర్థిక సాయం వంటి అనేక ప్రయోజనాలు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా సహకార అధికారి శ్రీ జి. శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ శ్రీ తోట గోపాల్ రెడ్డి, అసిస్టెంట్ రిజిస్ట్రార్ శ్రీ ఆర్.ఎం.వి. ఆనంద్ రావు, రైతులు, సహకార సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ బానిసలు: అరచేతిలో ప్రపంచం.. అగాధంలో జీవితం

**పీపుల్స్ డైరీ, హైదరాబాద్ :** మానవ పరిణామ క్రమంలో ఎన్నో ఆవిష్కరణలు జరిగాయి. నిప్పు కనుగొనడం నుండి అంతరిక్షంలోకి రాకెట్లు పంపడం వరకు మనిషి సాధించిన విజయాలు అపారం. కానీ, వాటన్నింటికంటే వేగంగా, అత్యంత శక్తివంతంగా మానవ జీవనశైలిని మార్చేసిన ఏకైక సాధనం –'స్మార్ట్‌ఫోన్'. నేడు ప్రపంచ జనాభాలో సగానికి పైగా ప్రజల చేతుల్లో ఈ చిన్న పరికరం కొలువై ఉంది. ఉదయం కళ్ళు తెరవడానికి అలారం దగ్గరి నుండి, రాత్రి కళ్ళు మూసే ముందు గుడ్ నైట్ మెసేజ్ వరకు ప్రతి ఒక్కరి దినచర్యను ఇది శాసిస్తోంది. అయితే, ఒకప్పుడు కేవలం సమాచార మార్పిడికి, అత్యవసర అవసరాలకు మాత్రమే పరిమితమైన మొబైల్ ఫోన్, నేడు 'రీల్స్', 'షార్ట్స్' రూపంలో సరికొత్త వినోదాన్ని సంతరించుకున్నాక ఒక భయంకరమైన సామాజిక వ్యసనంగా రూపాంతరం చెందింది. ఈ డిజిటల్ బానిసత్వం వెనుక ఉన్న అసలు రహస్యాలు, శాస్త్రీయ కారణాలు మరియు సామాజిక దుష్పరిణామాలపై 'పీపుల్స్ డైరీ' అందిస్తున్న సుదీర్ఘ లోతైన విశ్లేషణ.

### 1. 15 సెకన్ల మాయాజాలం: అటెన్షన్ ఎకానమీ

నేటి డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు నడుస్తున్నది 'అటెన్షన్ ఎకానమీ' అనే సూత్రంపై. అంటే, వినియోగదారుడి సమయాన్ని, వారి దృష్టిని ఎంత ఎక్కువ సేపు తమ యాప్‌లపై ఉంచగలిగితే, ఆయా సంస్థలకు అంత ఎక్కువ లాభం చేకూరుతుంది. అందుకోసమే పుట్టుకొచ్చినవే ఇన్‌స్టాగ్రామ్ రీల్స్, యూట్యూబ్ షార్ట్స్, ఫేస్‌బుక్ వాచ్ వంటి లఘు వీడియోలు (Short Video Content). మనం ఒక రీల్ చూసి, తర్వాతి రీల్ కోసం వేలితో పైకి స్క్రోల్ చేసిన ప్రతిసారీ మెదడులో 'డోపమైన్' అనే న్యూరోట్రాన్స్మిటర్ విడుదలవుతుంది. ఇది మనిషికి తాత్కాలికమైన, తక్షణ ఉపశమనాన్ని లేదా ఆనందాన్ని ఇస్తుంది. తర్వాతి వీడియోలో ఏముందో అనే ఒక రకమైన సస్పెన్స్ (Variable Reward System) మనిషిని ఆ యాప్ నుండి బయటకు పోనివ్వకుండా కట్టిపడేస్తుంది. ఇది సరిగ్గా ఒక క్యాసినోలో జూదం ఆడే వ్యక్తి మానసిక స్థితిని పోలి ఉంటుంది. శాస్త్రీయ పరిశోధనల ప్రకారం, గత రెండు దశాబ్దాలలో మనిషి సగటు ఏకాగ్రత కాలం (Attention Span) 12 సెకన్ల నుండి కేవలం 8 సెకన్లకు పడిపోయింది. అంటే ఒక గోల్డ్ ఫిష్ (బంగారు చేప) కంటే తక్కువ అన్నమాట! ప్రతి 15 నుండి 30 సెకన్లలో కొత్త విషయాన్ని చూడటానికి అలవాటు పడిన మెదడు, నిత్య జీవితంలో చదువుపై, ఉద్యోగ బాధ్యతలపై లేదా సుదీర్ఘమైన పుస్తకాలు చదవడంపై దృష్టి పెట్టలేకపోతోంది. దీనివల్ల విద్యార్థుల్లో ఆలోచనా సామర్థ్యం, సృజనాత్మకత క్షీణిస్తున్నాయి.

### 2. నోమోఫోబియా మరియు సరికొత్త మానసిక రుగ్మతలు

స్మార్ట్‌ఫోన్ ఇప్పుడు కేవలం వస్తువు కాదు, అది మనిషి శరీరంలో ఒక అదృశ్య అవయవంగా మారిపోయింది. అది పక్కన లేకపోతే వచ్చే వింత ప్రవర్తననే వైద్యులు 'నోమోఫోబియా' (No Mobile Phone Phobia) అని పిలుస్తున్నారు. ఇది 21వ శతాబ్దపు అతిపెద్ద మానసిక మహమ్మారిగా మారుతోంది.

#### ఆధునిక రుగ్మతల జాబితా

ఫాంటమ్ వైబ్రేషన్ సిండ్రోమ్ (Phantom Vibration Syndrome): జేబులో ఉన్న ఫోన్ మోగకపోయినా, వైబ్రేట్ కాకపోయినా.. మోగినట్లు భ్రమపడి పదే పదే ఫోన్ తీసి చూసుకోవడం. ఫోమో (FOMO - Fear Of Missing Out): ప్రపంచంలో లేదా సోషల్ మీడియాలో ఏదో జరిగిపోతోంది, అది నేను చూడకపోతే అందరికంటే వెనుకబడిపోతానేమో అనే అనవసరమైన భయాందోళన.

#### ఇన్సోమ్నియా నిద్రలేమి)

రాత్రి వేళల్లో గదిలో లైట్లు ఆర్పేసి, ఫోన్ స్క్రీన్ చూడటం వల్ల అందుకని వచ్చే 'బ్లూ లైట్' (Blue Light) కళ్ళపై పడి, మెదడులో నిద్రను ప్రేరేపించే 'మెలటోనిన్' అనే హార్మోన్ ఉత్పత్తిని ఆపేస్తుంది. ఫలితంగా తీవ్రమైన నిద్రలేమి, తద్వారా పగటిపూట అలసట, చిరాకు పెరుగుతాయి.

#### సామాజిక బంధాల విచ్ఛిన్నం: 'ఫబ్బింగ్' సంస్కృతి


సాంకేతికత ప్రపంచాన్ని దగ్గర చేసిందేమో కానీ, పక్కనే ఉన్న మనుషులను మాత్రం మైళ్ల దూరం నెట్టేసింది. ఒకే ఇంట్లో, ఒకే గదిలో కూర్చున్న కుటుంబ సభ్యులు సైతం ఒకరి ముఖం ఒకరు చూసుకోకుండా, ఎవరి స్క్రీన్లలో వారు మునిగిపోతున్నారు. దీనినే సామాజిక శాస్త్రవేత్తలు 'ఫబ్బింగ్' (Phubbing - Phone + Snubbing) అని పిలుస్తున్నారు. అంటే మన ముందున్న వ్యక్తిని గౌరవించకుండా, ఫోన్ చూస్తూ వారిని నిర్లక్ష్యం చేయడం. దాంపత్య జీవితంలో బీటలు: ఆధునిక భార్యాభర్తల మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ పెరగడానికి ప్రధాన కారణం క్వాలిటీ టైమ్ లేకపోవడమే. ఆఫీస్ నుండి వచ్చాక కూడా ఇద్దరూ ఫోన్లలోనే గడపడం వల్ల భావోద్వేగ బంధం బలహీనపడి, చిన్న చిన్న విషయాలకే విడాకుల వరకు వెళ్లే పరిస్థితులు వస్తున్నాయి. శైశవ దశలోనే స్క్రీన్ బానిసత్వం: నేటి తల్లులు పిల్లలకు అన్నం తినిపించాలన్నా, లేదా వారు అల్లరి చేయకుండా ఉండాలన్నా చేతిలో స్మార్ట్‌ఫోన్ పెడుతున్నారు. తొమ్మిది నెలల పసికందు సైతం యూట్యూబ్‌లో రైమ్స్ చూస్తేనే ముద్ద ముడుతోంది. దీనివల్ల పిల్లలలో మాటలు ఆలస్యంగా రావడం (Speech Delay), సామాజికంగా కలవలేకపోవడం (Social Isolation), మరియు చిన్న వయసులోనే ఊబకాయం (ాఎవంఊఎ) వంటి ప్రమాదకరమైన సమస్యలు వస్తున్నాయి. వీధుల్లో కేరింతలు కొట్టాల్సిన బాల్యం, నాలుగు అంగుళాల స్క్రీన్ లోపల బందీ అయిపోయింది.

### 4. వినియోగదారీ సంస్కృతి మరియు ఆర్థిక ఉచ్చు

ఉచితంగా దొరుకుతున్న సోషల్ మీడియా యాప్స్ వెనుక ప్రపంచంలోనే అతిపెద్ద కార్పొరేట్ వ్యాపార వ్యూహాలు ఉన్నాయి. "నువ్వు ఒక వస్తువుకు డబ్బులు చెల్లించడం లేదంటే.. అక్కడ నువ్వే ఒక ప్రొడక్ట్ వి" (If you are not paying for the product, you are the product) అనే సామెత డిజిటల్ రంగానికి వంద శాతం వర్తిస్తుంది.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) నిఘా: మనం మైక్రోఫోన్ ముందు మాట్లాడే మాటలను, బ్రౌజింగ్ హిస్టరీని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నిరంతరం గమనిస్తూ ఉంటుంది. మీరు మీ స్నేహితుడితో 'ఒక మంచి షూ కొనాలి' అని మాట్లాడితే చాలు, మరుసటి నిమిషంలో మీ ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ పేజీల నిండా షూస్ ప్రకటనలే ప్రత్యక్షమవుతాయి. అనవసరపు ఖర్చులు ఁ అప్పుల ఊబి: ఇన్ఫ్లుయెన్సర్లు చేసే పెయిడ్ ప్రమోషన్లు, ఆకర్షణీయమైన రీల్స్ చూసి, మనకు అవసరం లేకపోయినా కేవలం ఆడంబరం కోసం వస్తువులను కొనుగోలు చేసే ధోరణి పెరిగింది. దీనికి తోడు 'బై నౌ, పే లేటర్' (దీఛీూా) యాప్‌లు, సులభమైన ఈఎమ్ఐ (EMI) ఆప్షన్లు యువతను ఈజీగా అప్పులపాలు చేస్తున్నాయి. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ వ్యసనాలకు బానిసలై చేతిలో ఉన్న డబ్బులన్నీ పోగొట్టుకుని, ప్రాణాలు తీసుకుంటున్న దారుణమైన ఉదంతాలు నిత్యం వార్తల్లో చూస్తూనే ఉన్నాం.

### 5. విముక్తి మార్గం: 'డిజిటల్ డిటాక్స్'

శరీరంలోని వ్యర్థాలను బయటకు పంపడానికి ఎలాగైతే బాడీ డిటాక్స్ చేస్తామో, అలాగే మన మనస్సును, సమయాన్ని కాపాడుకోవడానికి 'డిజిటల్ డిటాక్స్' అత్యంత ఆవశ్యకం. ఈ డిజిటల్ సంకెళ్ల నుండి బయటపడటానికి కొన్ని ఆచరణాత్మక మార్గాలు: స్క్రీన్ టైమ్ ఆడిట్ (Screen Time Audit): ప్రతి స్మార్ట్‌ఫోన్ లో ఉండే 'డిజిటల్ వెల్‌బీయింగ్' (Digital Wellbeing) ఫీచర్ ద్వారా మనం రోజుకు ఎన్ని గంటలు, ఏ యాప్ కోసం కేటాయిస్తున్నామో వారానికి ఒకసారి సమీక్షించుకోవాలి. రోజుకు 2 గంటల కంటే ఎక్కువ వ్యక్తిగత స్క్రీన్ టైమ్ ఉండకుండా యాప్ లాక్స్ (App Locks) సెట్ చేసుకోవాలి. నోటిఫికేషన్ల నియంత్రణ వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి యాప్స్ యొక్క అనవసరమైన నోటిఫికేషన్లను ఆఫ్ చేసి ఉంచాలి. ఫోన్ టోన్ మోగిన ప్రతిసారీ దాన్ని తీసి చూడాలనే ప్రేరణను ఇది తగ్గిస్తుంది. ఫోన్ రహిత మండలాలు భోజనం చేసేటప్పుడు, పడుకునే బెడ్‌రూమ్‌లో మొబైల్ ఫోన్లను అనుమతించకూడదు. రాత్రి పడుకోవడానికి కనీసం ఒక గంట ముందు ఫోన్‌ను దూరంగా పెట్టేయాలి. అలారం కోసం విడిగా ఒక చిన్న క్లాక్ కొనుక్కోవడం ఉత్తమం. ప్రకృతితో, మనుషులతో కనెక్ట్ అవ్వడం: సోషల్ మీడియాలో వందలాది వర్చువల్ లైక్స్ కోసం ఆరాటపడటం ఆపి, నిజమైన స్నేహితులతో ముఖాముఖి మాట్లాడటం, ఉదయం పూట పార్కుల్లో వాకింగ్ చేయడం, పుస్తకాలు చదవడం వంటి అలవాట్లను మళ్లీ మన జీవితంలోకి ఆహ్వానించాలి.సాంకేతికత అనేది మానవాళి అభివృద్ధికి ఉపయోగపడే ఒక అద్భుతమైన ఆయుధం. కత్తితో కూరగాయలు కోయవచ్చు, అదే కత్తితో ప్రాణాలు తీయవచ్చు. అది మనం వాడే విధానంపైనే ఆధారపడి ఉంటుంది. స్మార్ట్‌ఫోన్ మనకు ఒక మంచి సేవకుడిగా ఉండాలి కానీ, మనల్ని శాసించే యజమాని కాకూడదు. అపరిమితమైన డిజిటల్ ప్రపంచంలో మునిగిపోతూ, మన కళ్లముందున్న అందమైన సృష్టిని, కన్నవారి ప్రేమని, బంధాల విలువని కోల్పోవద్దు. 'పీపుల్స్ డైరీ' పాఠకులారా.. ఆలోచించండి! స్మార్ట్‌ఫోన్‌ను పరిమితంగా వాడుదాం.. జీవితాన్ని అన్‌లిమిటెడ్‌గా ఆస్వాదిద్దాం. స్మార్ట్‌గా జీవిద్దాం, ఫోన్‌కు బానిసలు కాకుండా స్వేచ్ఛగా బతుకుదాం!



**- కండె రమేష్ పీపుల్స్ డైరీ దినపత్రిక కరెస్పాండెంట్**

## కీసరలో వైద్య విద్యా సౌకర్యాలు మెరుగుపరచాలి:సీపీఎం డిమాండ్

- **పీహెచ్‌సీ పునర్నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సీపీఎం డిమాండ్**

**మేడ్చల్, జూన్ 30(పీపుల్స్ డైరీ) :**కీసర మండలంలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్‌సీ ప్రభుత్వ హైస్కూల్‌ను సీపీఎం మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి పి.సత్యం, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్ర అశోక్, జి. శ్రీనివాసులు, కీసర మండల కన్వీనర్ బంగారు నర్సింగరావు తదితరులు మంగళవారం సందర్శించి అక్కడి సమస్యలను పరిశీలించారు.ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనుజా రెడ్డి ఆస్పత్రి పరిస్థితులు, రోగులకు అందుతున్న సేవలపై వివరించారు. రోజుకు 80 నుంచి 90 మంది ఓపీ రోగులు వస్తుండగా, స్టాఫ్ నర్సుల కొరత కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. నెలకు 15 నుంచి 20 ప్రసవాలు జరుగుతున్నప్పటికీ భవన పునర్నిర్మాణ పనుల నేపథ్యంలో ప్రస్తుతం డెలివరీ సేవలను మల్కాజ్గిరి జిల్లా ఆస్పత్రి,



ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించినట్లు వెల్లడించారు. వాచ్‌మన్ లేకపోవడం వల్ల రాత్రి వేళల్లో భద్రతా సమస్యలు ఉన్నాయని వివరించారు. ఈ సందర్భంగా పి.సత్యం మాట్లాడుతూ, కీసర మండలంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అహ్మద్‌గూడ, బండ్లగూడ ప్రాంతంలో మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అదనపు స్టాఫ్ నర్సులను నియమించడం, ఆస్పత్రి పునర్నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైతే సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం ప్రభుత్వ హైస్కూల్‌ను సందర్శించిన నాయ కులు, 'మన ఊరు--మనబడి' కార్యక్రమంలో ప్రారం భించిన మరుగుదొడ్ల నిర్మాణం ఇంకా పూర్తి కాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు. హిందీ, సాంఘిక శాస్త్రాలకు అర్హత కలిగిన ఉపాధ్యాయులతో పాటు కంప్యూటర్ టీచర్‌ను వెంటనే నియమించాలని కోరారు. అలాగే పాఠశాలలో బోరుబావి ఏర్పాటు చేసి నాణ్యమైన తాగునీరు అందించాలని, విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన నాయకులు, మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవా లని అధికారులను కోరారు. కీసర మండల ప్రజలకు మెరుగైన వైద్య, విద్యా సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ అశోక్, ప్రవీణ్ తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియపై అప్రమత్తంగా ఉండాలి: మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి

**మేడ్చల్, జూన్ 30(పీపుల్స్ డైరీ):-** గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని గౌడవెల్లిలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ ప్రక్రియను మాజీ సర్పంచ్ జగన్ రెడ్డి బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ బీఎల్వోలు అందజేస్తున్న ఎన్యుమరేషన్ ఫారాలను తప్పనిసరిగా నింపి సమర్పించాలని సూచించారు. సర్ ప్రక్రియను నిర్లక్ష్యం చేస్తే ఓట్లు గల్లంతయ్యే ప్రమాదం ఉందని, ఓటు హక్కును కోల్పోతే భవిష్యత్తులో జరిగే ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉండదని తెలిపారు. ఏ ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా బీఆర్ఎస్ నాయకులు ఓటరు జాబితాను పరిశీలిస్తూ, ప్రతి ఓటరు ఎన్యుమరేషన్ పత్రాలను సమర్పించారా లేదా అనే విషయాన్ని వాకబు చేయాలని ఆయన కోరారు. అవస రమైన సహాయ సహకారాలు అంది ంచేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు రాజు, నాయకులు నర్సింహ గౌడ్, సుదర్శన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, సదానంద్, సింహాల్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

- పార్టీలో నాయకులు పరస్పరం పోటీ పడకుండా ప్రత్యర్థి పార్టీలతో పోటీ పడాలి: బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్



**మేడ్చల్, జూన్ 30(పీపుల్స్ డైరీ) :** మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలంలోని ఔషాపూర్ రాక్ ఎన్‌క్లేవ్ గార్డెన్‌లో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నవీన్ పాల్గొని రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేయడం, బూత్ స్థాయి వరకు సంస్థాగత నిర్మాణాన్ని పటిష్ఠం చేయడం, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, రానున్న ఎన్నికలకు పార్టీ శ్రేణులను సిద్ధం చేయడం వంటి అంశాలపై ఆయన మార్గనిర్దేశం చేశారు. నితిన్ నవీన్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తల పార్టీ అని, ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపుని చ్చారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి నాయ కుడు ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. అంతర్గత విభేదాలకు తావివ్వకు ఒడా నాయకులందరూ సమన్వయంతో, క్రమశిక్షణతో పనిచేయాలని ఆయన సూచించారు. ఒక నాయకుడు మరో నాయకుడితో పోటీ పడే పరిస్థితి ఉండకూడదని, పోటీ అనేది ప్రత్యర్థి రాజకీయ పార్టీలతో ఉ ఒడాలే గానీ సొంత పార్టీ నాయకుల మధ్య ఉ ఒడకూడదని స్పష్టం చేసినట్లు సమావేశంలో పాల్గొన్న నాయకులు తెలిపారు. నాయకుల ఐక్యతతోనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన దిశానిర్దేశాల మేరకు మేడ్చల్ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తామని జిల్లా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జె. శైలజ హరినాథ్ బీజేపీ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షురాలు, జగన్ గౌడ్ బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు, హంస రాణి జిల్లా ఉపాధ్యక్షురాలు, లవంగ శ్రీకాంత్ జిల్లా కోశాధికారి, రాగం అర్జున్ బీజేపీ యువ మోర్చా రాష్ట్ర నాయకుడు, వంశీ విజయ్ మేడ్చల్ ప్రధాన కార్యదర్శి, గౌలికర్ మహేష్ యువజన నాయకుడు, పుష్పలత రెడ్డి ఎల్లంపేట మహిళా మోర్చా అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు వెల్ఫేర్ బోర్డు ద్వారానే అమలు చేయాలి

- జీవో నెం.12 రద్దు చేయాలి -- పెండింగ్ క్లెయిమ్‌లు విడుదల చేయాలని డిప్యూటీ ఎంఆర్ఓకు వినతిపత్రం



**మేడ్చల్, జూన్ 30(పీపుల్స్ డైరీ):-** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించకుండా తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు ద్వారానే అమలు చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. సీఎస్సీ సంస్థ నిర్వహిస్తున్న హెల్త్ టెస్టులను వెంటనే రద్దు చేయడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌ల నిధులను విడుదల చేయాలని కోరుతూ మంగళవారం డిప్యూటీ ఎంఆర్ఓకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ మండల కార్యదర్శి ఎం. నరేష్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 2025 జూలై 22న జారీ చేసిన జీవో నెం.12 ద్వారా ప్రమాద మరణం, సహజ మరణం, శాశ్వత మరియు పాక్షిక అంగవైకల్య పరిహార పథకాలను ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని నిర్ణయించడం కార్మికుల సంక్షేమానికి విరుద్ధమని విమర్శించారు. జీవో వెలువడిన వెంటనే ట్రెయిల్ బ్లెజర్ బ్రోకర్స్ సంస్థ ద్వారా రూ.346 కోట్లకు పైగా ప్రీమియం నిధులను ప్రైవేట్ బీమా కంపెనీలకు బదిలీ చేశారని, అలాగే కార్మికులకు ప్రయోజనం లేని సీఎస్సీ హెల్త్ టెస్టుల పేరిట సెస్సు నిధులను భారీగా ఖర్చు చేశారని ఆరోపించారు. 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీ సిఫార్సుల మేరకే బోర్డు నిధులు ఖర్చు చేయాలని నిబంధనలు ఉన్నప్పటికీ, కమిటీని నియమించకుండా ప్రభుత్వ అధికారులు ఏకపక్ష నిర్ణయాలతో వందల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2009 నుంచి 2025 వరకు 28.50 లక్షల మంది కార్మికులు బోర్డులో నమోదు చేసుకోగా, కేవలం 15 లక్షల మంది కార్డులను మాత్రమే పునరుద్ధరించి, ఒక్కో కార్మికుడిపై రూ.2,309 చొప్పున రూ.346 కోట్లకు పైగా ప్రైవేట్ బీమా కంపెనీలకు చెల్లించారని తెలిపారు. అయితే ఇప్పటివరకు కార్మికులకు చెల్లించిన నష్టపరిహారం సుమారు రూ.140 కోట్లకే పరిమితమైందని, మిగిలిన నిధులు కంపెనీలకే లాభంగా మారాయని ఆరోపించారు. డేటా అందలేదనే కారణంతో వేలాది మంది కార్మికులకు నష్టపరిహారం అందకుండా కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారని, 13 లక్షలకు పైగా లేబర్ కార్డులు రెన్యువల్ కాకపోవడంతో లక్షలాది మంది కార్మికులు సంక్షేమ పథకాలకు దూరమయ్యారని పేర్కొన్నారు. వివాహ కానుక, ప్రసూతి సాయం, ఆసుపత్రి ఖర్చులు, దహన సంస్కారాల సాయం వంటి పథకాలు కూడా సకాలంలో అమలు కావడం లేదని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే జీవో నెం.12ను రద్దు చేసి సంక్షేమ పథకాలను వెల్ఫేర్ బోర్డు ద్వారానే అమలు చేయాలని, సీఎస్సీ హెల్త్ టెస్టులను రద్దు చేసి కార్మికులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, సహజ మరణ పరిహారాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని, పెండింగ్ క్లెయిమ్‌లను వెంటనే పరిష్కరించాలని, 55 సంవత్సరాలు నిండిన కార్మికులకు నెలకు రూ.6,000 పెన్షన్, పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, గృహవసతి కల్పించాలని, అడ్వైజరీ కమిటీని వెంటనే నియమించాలని, రెన్యువల్ కాని 13 లక్షలకు పైగా లేబర్ కార్డులను యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించాలని, ఇండ్లు లేని కార్మికులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, గతంలో ఇచ్చిన హామీ మేరకు మోటార్ సైకిళ్లు పంపిణీ చేయాలని, అర్హులైన కార్మికులకు నమోదు చేసిన 15 రోజుల్లో లేబర్ కార్డులు జారీ చేయాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన డిప్యూటీ ఎంఆర్ఓ సంబంధిత సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీడ బ్ల్యూయూ యూనియన్ నాయకులు ఎన్. కృష్ణ, సీహెచ్. కృష్ణ, జి. శ్రీను, అప్పన్న, స్వామి, రజిని, బిక్షపతి, సత్తయ్య, టీ. ధనలక్ష్మి, శ్రీనివాస్, పి. నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక ఎం.ఆర్.ఐ సేవలు ప్రారంభం

- మంగళవారం హైదరాబాద్ నుండి వర్చువల్ విధానంలో ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి
- పేద ప్రజలకు చెంతనే ఖరీదైన వైద్య పరీక్షలు.
- కలెక్టర్, ఎమ్మెల్యే మరియు హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ యాజమాన్యాన్ని అభినందించిన సీఎం.



**భూపాలపల్లి జూన్ 30 పీపుల్స్ డైరీ :** ప్రజలకు అత్యాధునిక మరియు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సీఎస్ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎం.ఆర్.ఐ యంత్రాన్ని మంగళవారం సీఎం కార్యాలయం హైదరాబాద్ నుండి వర్చువల్ విధానంలో ఘనంగా ప్రారంభించారు. ఈ వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు ముఖ్యమంత్రి సలహాదారు వేం రెడ్డి నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, ట్రేడ్ ప్రమోషన్ కార్పోరేషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ జిల్లా స్థాయిలోనే ఎం.ఆర్.ఐ సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. గతంలో ఇలాంటి ఖరీదైన వైద్య పరీక్షల కోసం పేదలు వరంగల్, హైదరాబాద్ వంటి సుదూర నగరాలకు వెళ్లాల్సి వచ్చేదని, దీనివల్ల వారికి సమయం, డబ్బు వృధా అయ్యేవని తెలిపారు. ఇప్పుడు స్థానికంగానే ఈ సేవలు అందుబాటులోకి రావడం వల్ల సకాలంలో ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ జరిగి, మెరుగైన వైద్యం అందుతుందిని తెలిపారు. ప్రజా వైద్య సేవల బలోపేతానికి సీఎస్ఆర్ నిధులతో ఎంఆర్ఐ యంత్రాన్ని ఏర్పాటు చేయుటకు ప్రత్యేక చొరవ చూపిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును, అలాగే ఇందుకు సహకరించిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ యాజమాన్యాన్ని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ హెచ్‌డీఎఫ్‌సీ సీఎస్ఆర్ నిధుల భాగస్వామ్యంతో ఈ అత్యాధునిక యంత్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను మరింత మెరుగుపరచేందుకు, మౌలిక వసతుల కల్పనకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ ప్రతిష్టాత్మక ప్రారంభ కార్యక్రమంలో జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి పర్యవేక్షకులు డా రాజేంద్రప్రసాద్, జిల్లా వైద్యాధికారి డా మధుసూదన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా వెంకటేశ్వర్లు, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, డిప్యూటీ సూపరింటెం డెంట్ డా వెంకటరత్నం, కౌన్సిలర్లు, హెచ్ డి ఎఫ్ సి జోనల్ హెడ్ జోష్ స్టెఫీన్, క్లస్టర్ హెడ్ రాజేష్ వైద్యులు, సిబ్బంది మరియు ఇతర ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే ప్రభుత్వ ఉద్యోగికి అసలైన సంపద: కలెక్టర్ మను చౌదరి

## పదవీ విరమణ పొందిన అధికారులకు ఘన సన్మానం




**మేడ్చల్, జూన్ 30(పీపుల్స్ డైరీ):** ప్రభుత్వ విధుల్లో భాగంగా ప్రజలకు నేరుగా సేవలందిస్తూ, వారితో సత్సంబంధాలు కొనసాగించి అవసరమైన సమాచారం, చేతనైన సహాయం అందిస్తే వారు చాలా కాలం పాటు గుర్తుంచుకుంటారని, అదే ప్రభుత్వ ఉద్యోగికి లభించే అసలైన సంపద అని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. హౌజింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ రమణమూర్తి, కలెక్టర్ సీసీ బాల భాస్కర్, హౌజింగ్ ఏఈ సుభాష్ రెడ్డి, కలెక్టరేట్ ఆఫీస్ సబార్డినేట్ జర్మియాజ్ పదవీ విరమణ సందర్భంగా మంగళవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో ఏర్పాటు చేసిన వీడ్కోలు కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విధుల నిర్వహణలో ప్రజలకు సాధ్యమైనంత మంచి చేయాలని సూచించారు. ఇటీవల ఇందిరమ్మ ఇళ్లు, 2 బీహెచ్‌కే గృహాల కోసం 30 నుంచి 40 వేల వరకు దరఖాస్తులు వచ్చాయని, వాటి పరిశీలనలో అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు అందేలా హౌజింగ్ పీడీ రమణమూర్తి ఎంతో ఓర్పుతో, నిబద్ధతతో కృషి చేశారని ప్రశంసించారు. ప్రజల సొంతింటి కలను సాకారం చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. దాదాపు 40 ఏళ్ల సుదీర్ఘ ప్రభుత్వ సేవ అనంతరం పదవీ విరమణ పొందుతున్న రమణమూర్తి ఇకపై కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ, తమ అభిరుచులకు అనుగుణంగా జీవితాన్ని ఆనందంగా కొనసాగించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కలెక్టర్ సీసీ బాల భాస్కర్ గురించి మాట్లాడుతూ, కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలు, అధికారులు, కలెక్టర్ మధ్య సమన్వయకర్తగా సమర్థవంతంగా వ్యవహరించారని తెలిపారు. కార్యాలయానికి వచ్చే సందర్శకులతో ఎంతో ఓపికగా మాట్లాడి, సమావేశాల షెడ్యూళ్లను సమర్థంగా నిర్వహించేవారని కొనియాడారు. ఇప్పటివరకు తనతో పనిచేసిన సీసీలలో బాల భాస్కర్ అత్యుత్తమ అధికారుల్లో ఒకరని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన అధికారులను కలెక్టర్ శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అనంతరం అదనపు కలెక్టర్, వివిధ శాఖల అధికారులు వారి సేవలను అభినందిస్తూ, పదవీ విరమణ అనంతర జీవితం ఆయురారోగ్యాలు, ప్రశాంతత, సంతోషం, విజయాలతో నిండాలని ఆకాంక్షించారు.

# కరీంనగర్ మున్సిపల్ మేయర్ కి రాజాధికార సమరభేరి ఆహ్వాన పత్రిక



**కరీంనగర్. జూన్ 30 పీపుల్స్ డైరీ :** తెలంగాణ రాజ్యాధికార పార్టీ ముఖ్య నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి, జూలై 5న నిర్వహించనున్న రాజ్యాధికార సమరభేరి కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గంగిపల్లి అరుణ, ప్రధాన కార్యదర్శి చిగుర్ల మోహన్, టౌన్ అధ్యక్షుడు కొత్తకొండ వేణు సమరభేరి యొక్క ముఖ్య ఉద్దేశాలు, లక్ష్యాలు, బహుజన సమాజ హక్కుల సాధన కోసం ఈ సభ యొక్క ప్రాముఖ్యతను మేయర్ గారికి వివరించారు. రాజ్యాధికార సాధన దిశగా నిర్వహించబడుతున్న జూలై 5 సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని నాయకులు కోరారు.

# పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో SIR పై అవగాహన



**ఎల్కతుర్తి జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామంలో గ్రామ సర్పంచ్ భాష బోయిన నీల కొమురయ్య యాదవ్ పాల్గొని ఎస్ ఐ ఆర్ పై అవగాహన కల్పిస్తూ ఓటు మన హక్కు ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దుకోవాలి ఏమైనా మార్పులు చేర్పులు ఉన్నచూసుకోవాలన్నారు 18 సంవత్సరాలు నిండి న ప్రతి ఒక్కరు ఓటు హక్కుకు అప్లై చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మేకల బాబు మాజీ ఎంపీపీ తంగెడ శాలిని మహేందర్ మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ మాజీ సర్పంచులు ఎర్రబెల్లి సంపత్ రావు కుర్ర సాంబమూర్తి గౌడ్. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సమ్మయ్య బిఏ కొమురయ్య శ్రీపతిరావు ప్రహల్లాద రావు దూలం సుధాకర్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు రవీందర్రావు తక్కలపల్లి బాబురావు హింగే భాస్కర్ పులింటి శ్రీనివాస్ బిట్ల రాజు, జేమ్స్ రాజ కొమురయ్య కుమారస్వామి అంజద్ రవీందర్ రాజు సుధాకర్ బిఆర్ఎస్ పార్టీ బి ఎల్ ఏ లు మహిళలు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కమ్మరి బండ వాడ లో సీ. సీ రోడ్డు నిర్మాణం



**మెట్ పల్లి జూన్ 30:(పీపుల్స్ డైరీ) :** మల్లాపూర్ మండల కేంద్రం లో గ్రామపంచాయతీ పా లకవర్గం ఆధ్వర్యంలో ఈ. జీ.ఎస్ నిధులు పదిహేను లక్షల తో సి.సి రోడ్డు పను లు పెద్ద పోచమ్మ తల్లి ఆల యం ఆవరణ మరియు క మ్మరి బండ వాడ లో మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ఆధ్వర్యం లో ప్రారంభించారు. ఈ సం దర్భంగా సర్పంచ్ లక్ష్మణ్ మాట్లాడుతూ మండల కేం ద్రం లో ఎక్కడ అవసరము న్నా అక్కడ సి.సి రోడ్ల నిర్మా ణం కు కృషి చేస్తున్నామని, గ్రామ అభివృద్ధికి గ్రామస్తు లు సహకరించాలని కోరా రు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముష్కరి రమేష్, కొంపల్లి రాకేష్ ఎనుగంటి న రేష్, శనిగారపు నరేష్, సా మాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి తదితరులు పా ల్గొన్నారు.

# మిత్రుని పేరుతో ఫ్రెండ్స్ అన్నదానం



**మెట్ పల్లి జూన్ 30:(పీపుల్స్ డైరీ) :** చిన్నతనం నుండి వారితో క లిసి మెలిసి తిరిగిన మిత్రు డు మైలారపు ప్రశాంత్ (సు రేష్) గత కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందడంతో ఆయన పేరుతో ఫ్రెండ్స్ కల్చ రల్ సభ్యులు మంగళవారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ స హకారంతో పట్టణంలోని ప్ర భుత్వ సామాజిక ఆసుపత్రి లో అన్నదానం నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో స్నే హితులు బిట్లుగు కార్తీక్, ఆ గ సురేష్, కమటం భరత్, పారిపెల్లి రాజు, చిట్యాల అ రుణ్, కోట రాజేందర్, బాలే రాజ్ పాల్, కట్ట లక్ష్మణ్, , పారిపెల్లి సుధాకర్, రాంపెల్లి నాగేష్, సొగాల అంజి, అ మ్మ చారిటబుల్ ట్రస్ట్ పౌండ ర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్ తదిత రులు పాల్గొన్నారు.

పీపుల్స్ డైరీ

వరంగల్

బుధవారం, 1 జూలై 2026

సంపుటి : 18, సంచిక : 116




# ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా ఈఎఫ్ ఫారాల పంపిణీ



**సైదాపూర్ జూన్ 30 ( పీపుల్స్ డైరీ ) :** భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా సైదాపూర్ మండలం పెరిక పల్లి గ్రామంలో ఈఎఫ్ ఫారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలో పేర్ల నమోదు, సవరణలు, చిరునామా మార్పులు తదితర అంశాలపై గ్రామస్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బి ఎల్ ఏ సమత రెవిన్యూ జూనియర్ అసిస్టెంట్ గ్రామ ఎస్ ఐ ఆర్ సూపర్వైజర్ సయ్యద్ ఇలియాజ్,అలాగే గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎన్నికల సంఘం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని ఆయన కోరారు.

# అమరుల స్థూపం స్థలాన్ని పరిరక్షించాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్‌కు జేఏసీ వినతి..**



**హుస్నాబాద్ టౌన్: (పీపుల్స్ డైరీ) జూన్ 30 :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం అందజేసి హుస్నాబాద్ అమరుల స్థూపం స్థలాన్ని కబ్జాదారుల నుంచి రక్షించాలని కోరారు. అనంతరం జేఏసీ నాయకులు మాట్లాడుతూ హుస్నాబాద్ లోని సర్వే నంబర్లు 1189, 275లో ఉన్న సీలింగ్ భూమిపై సమగ్ర విచారణ జరిపించి, అక్రమ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ భూమి పట్టాదారుగా "హుస్నాబాద్ అమరుల స్థూపం" పేరుతో నమోదు ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో "అమరుల స్మృతి వనం" ఏర్పాటు చేసి, తెలంగాణ చరిత్రను భావితరాలకు పరిచయం చేసే విధంగా అభివృద్ధి చేయాలని కోరారు. ఇందులో సర్వాయి పాపన్న, గోనెల పాపన్న, బుచ్చవ్వ, అనభేరి ప్రభాకర్ రావుతో పాటు తెలంగాణ సాయుధ పోరాట యోధుల విగ్రహాలను ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే తెలంగాణ అమరుల స్థూపం, అమరుల చరిత్ర, ఈ ప్రాంత పోరాట యోధుల చరిత్రను వివరించే ప్రదర్శన కేంద్రం, క్రీడామైదానం, గద్దర్,బెల్లి లలిత కళాభారతి, విద్యార్థులకు ఉపయోగపడే ఆడిటోరియం నిర్మించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ వినతిపత్రాన్ని సమర్పించిన వారిలో జేఏసీ కన్వీనర్ కవ్వ లక్ష్మారెడ్డి, కో-కన్వీనర్లు మేకల వీరన్న యాదవ్, ద్యాగల సారయ్య, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి గడిపే మల్లేష్, అయిలేని మల్లారెడ్డి, గూడ పద్మ, బీఆర్ఎస్ హుస్నాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ అన్వర్, చిత్తారి శ్రీనివాస్, కౌన్సిలర్ గాదెపాక రవీందర్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పచ్చిమట్ల రవీందర్ గౌడ్, లోక్‌సత్తా జిల్లా బాధ్యులు మల్కిరెడ్డి మోహన్ రెడ్డి, ఓపిడిఆర్ రాష్ట్ర నాయకులు విలసాగరం గోవర్ధన్, జేఏసీ నాయకులు పెట్టెం కుమారస్వామి, నాంపల్లి సమ్మయ్య, అబ్బరబోయిన రవి, అమరుల బంధుమిత్రుల సంఘం నాయకులు గజవెల్లి మురళి, సీపీఐ నాయకులు కోహెడ కొమురయ్య, నాయకులు జెరిపోతుల ఆంజనేయులు, పొన్నాల వినోద్ తదితరులు అందజేశారు.

# జమ్మికుంట పట్టణంలో ఘనంగా పిఏసిఎస్ చైర్మన్ జన్మదిన వేడుకలు.


**పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన జమ్మికుంట మున్సిపల్ చైర్మన్.**




**జమ్మికుంట జూన్ 30 పీపుల్స్ డైరీ :** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్ జన్మదినన్నీ పురస్కరించుకొని మోత్కుల గూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పాల్గొని మొక్కలు నాటారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పిఏసిఎస్ చైర్మన్ సంపత్ జన్మదినం సందర్భంగా గత సంవత్సరం పి ఎస్ కే ఫౌండేషన్ ని స్థాపించి ఇప్పటివరకు నిరంతరంగా ఎంతో మది నిరుపేద కుటుంబాలకు పేదలకు కడుపు నింపుతున్నందుకు ఎస్.కె ఫౌండేషన్ చైర్మన్ సాత్విక్ పటేల్ ని అభినందించి నేటితో సంవత్సరం పూర్తయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు పి ఎస్కే ఫౌండేషన్ సభ్యులు యువకులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం పోరాడితే పోలీసులతో చెదరగొట్టించడం సిగ్గుచేటు

- బావుపేట్ రహదారిపై నాలుగేళ్లుగా నరకయాతన...
- మండల అధ్యక్షుడు ఓర్సు రాజు ఆధ్వర్యంలో రహదారి పై ధర్నా....
- శాశ్వత పరిష్కారం చూపకుంటే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించిన-టిఆర్పీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా..



**కరీంనగర్ జూన్ 30 పీపుల్స్ డైరీ :** కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం బావుపేట్ గ్రామ ప్రధాన రహదారి గత నాలుగు సంవత్సరాలుగా పూర్తిగా అధ్వాన్నంగా మారి ప్రజలు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు మండిపడ్డారు. గ్రామ ప్రజల సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలని డిమాండ్ చేస్తూ కొత్తపల్లి మండల అధ్యక్షులు ఓర్సు రాజు ఆధ్వర్యంలో బావుపేట్ గ్రామంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి అఖిల్ పాషా మాట్లాడుతూ, నాలుగేళ్లుగా ప్రజలు రోడ్డు కోసం ఎదురుచూస్తున్నా పాలకులు, అధికారులు కనీస బాధ్యత కూడా తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. వర్షాకాలంలో రహదారి బురదమయంగా మారి విద్యార్థులు, రైతులు, మహిళలు, అత్యవసర సేవలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని అన్నారు. వెంటనే నాణ్యమైన రహదారి నిర్మాణ పనులను ప్రారంభించి గ్రామ ప్రజలకు శాశ్వత పరిష్కారం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు హామీలు ఇచ్చిన ప్రజాప్రతినిధులు ఇప్పుడు గ్రామ ప్రజల బాధలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం బాధాకరమన్నారు. బావుపేట్ ప్రజల సహనాన్ని పరీక్షించవద్దని, వెంటనే రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను విస్మరిస్తే మహిళలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కొత్తపల్లి మండల అధ్యక్షులు ఓర్సు రాజు మాట్లాడుతూ, నాలుగు సంవత్సరాలుగా గ్రామ ప్రజలు రోడ్డు కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎలాంటి స్పందన లేదన్నారు. గుంతలతో నిండిన ఈ రహదారిపై ప్రతిరోజూ ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఇకనైనా ప్రజల కష్టాలను అర్థం చేసుకుని వెంటనే రహదారి నిర్మాణ పనులు ప్రారంభించాలని, లేకపోతే గ్రామ ప్రజలతో కలిసి నిరవధిక ఆందోళనలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ చాంద్ పాషా, జిల్లా నాయకులు మహబూబ్ అలీ, కొత్తపల్లి మండల అధ్యక్షులు ఓర్సు రాజు, మండల మహిళా అధ్యక్షురాలు ఓర్సు విమల, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ దారంగుల గణేష్, నరేష్ మోహన్, మురళి, కార్తీక్, శేఖర్, రాజు, మహేందర్, సంపత్, విజయలక్ష్మి, సిద్ధు, వేణు, గణేష్, శ్రీను తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మత్తుపై ఉక్కుపాదం.. విద్యాసంస్థల వద్ద పోలీసుల ఆకస్మిక తనిఖీలు

- గంజాయి, మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు
- దుకాణదారులను హెచ్చరించిన సైదాపూర్ ఎస్సై కొప్పుల స్వాతి



**సైదాపూర్ జూన్ 30 ...( పీపుల్స్ డైరీ) :** యువత, విద్యార్థుల భవిష్యత్తును నిర్వీర్యం చేస్తున్న మత్తు పదార్థాల కట్టడిపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. విద్యార్థులను చెడు వ్యసనాలకు దూరంగా ఉంచడమే లక్ష్యంగా సైదాపూర్ మండలంలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు. విద్యాసంస్థల పరిసరాల్లోని పాన్ షాపులు, కిరాణా దుకాణాలతో పాటు గంజాయి విక్రయాలకు ఆస్కారం ఉన్న ఇతర ప్రాంతాల్లో సైదాపూర్ ఎస్సై కొప్పుల స్వాతి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలల వద్ద ఉన్న దుకాణాల్లో గంజాయి, గుట్కా, సిగరెట్లు తదితర మత్తు పదార్థాలు మద్యం అమ్ముతున్నారన్న సమాచారంతో ఈ సోదాలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతి దుకాణాన్ని, పాన్ డబ్బాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎస్సై కొప్పుల స్వాతి మాట్లాడుతూ.. విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తు పదార్థాల విక్రయాలపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. సిగరెట్లు, ఇతర పొగాకు ఉత్పత్తుల నియంత్రణ చట్టం (కోప్టా) ప్రకారం విద్యాసంస్థలకు 100 మీటర్ల పరిధిలో ఎలాంటి పొగాకు ఉత్పత్తులు విక్రయించినా చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. గంజాయి, నిషేధిత గుట్కా ప్యాకెట్లు, మత్తుకు గురిచేసే ఇతర ఏ పదార్థాలను విక్రయించినా దుకాణదారులపై కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేసి, జైలుకు పంపుతామని హెచ్చరించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువత బానిసలైతే వారి జీవితాలతో పాటు కుటుంబాలు సైతం నాశనమవుతాయని ఎస్సై ఆవేదన వ్యక్తం చేశారు. మండల పరిధిలో ఎవరైనా గంజాయి సేవించినా, అక్రమంగా విక్రయించినా, రవాణా చేసినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు, యువతకు విజ్ఞప్తి చేశారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు దంప తులపై అసత్య ప్రచారాలు మానుకోవాలి

- మంథని బిఆర్ఎస్ నాయ కులకు మెట్‌పల్లి కాంగ్రెస్ తీవ్ర హెచ్చరిక



**మెట్‌పల్లి జూన్ 30: (పీపుల్స్ డైరీ) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరి శ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఆయన సతీ మణి (సీనియర్ ఐఏఎస్ అ ధికారిణి)లపై సోషల్ మీడి యాలో జరుగుతున్న అస త్య ప్రచారాలపై మెట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆ గ్రహం వ్యక్తం చేశారు. డీప్ ఫేక్, ఏఐ (ఆర్టిఫిషియల్ ఇం టెలిజెన్స్) వంటి ఆధునిక సాంకేతికతను దుర్వినియో గం చేస్తూ, మంత్రి దంపతులపై అనుచిత పోస్టింగులు పెడుతున్న మంథని బిఆర్ ఎస్ నాయకులకు వారు ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. టీ.పి.సి.సి డెలిగేట్ క ల్వకుంట్ల సుజిత్ రావు ని వాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మె ట్‌పల్లి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బిఆర్ఎస్ వైఖ రిపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఒక గౌరవప్రదమైన స్థానంలో ఉన్న మంత్రి పై, సీనియర్ ఐఏ ఎస్ అధికారిణి పై ఇష్టానుసారంగా పోస్టులు పెడుతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు. ఇటువంటి చిల్లర రాజకీయాలకు పాల్పడే వారికి తగిన సమయంలో ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరిం చారు. శ్రీధర్ బాబు కి కేవ లం మంథని నియోజకవ ర్గంలోనే కాకుండా, యావత్ తెలంగాణ వ్యాప్తంగా ఒక ని బద్ధత గల మంచి నాయకుడిగా పేరుంది. రాష్ట్రవ్యా ప్తంగా ఆయనకు అశేషమైన అనుచర గణం, అభిమా నులు ఉన్నారనే విషయాన్ని బిఆర్ఎస్ నాయకులు మర్చిపో కూడదు. ఇంకోసారి సోషల్ మీడియా వేదికగా ఇలాంటి పిచ్చి పిచ్చి పను లు చేస్తూ, వ్యక్తిగత దాడు లకు పాల్పడితే చూస్తూ ఊ రుకోబోమని, తాము కూడా చేతులకు పని చెప్పాల్సి వ స్తుందని కాంగ్రెస్ నాయకు లు హెచ్చ రించారు. చట్టప రంగా, రాజకీయంగా తగిన బుద్ధి చెప్తామని, తక్షణమే ఇలాంటి అసత్య ప్రచారాలు ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కూ న గోవర్ధన్, కిసాన్ సెల్ రా ష్ట్ర కోఆర్డినేటర్ వాకిటి స త్యం రెడ్డి, మెట్ పల్లి కాంగ్రె స్ పార్టీ మాజీ అధ్యక్షులు కుతుబ్ పాషా, కాంగ్రెస్ నా యకులు కల్లెడ గంగాధర్, యూత్ నాయకులు నల్లూ రి సాగర్, బైండ్ల శ్రీకాంత్, ది నేష్, నవీన్ తదితరులు పా ల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు ఎరువుల మాఫియా గుట్టురట్టు

**ఖరీఫ్ సీజన్ అదునుగా సాగుతున్న నకిలీల దందా దిక్కుతోచని స్థితిలో రైతన్నలు**

కమలాపూర్ జూన్ 30 (పీపుల్స్ డైరీ) : సాగు సీజన్ ప్రారంభమైతే చాలు ఆకాశం వైపు ఆశగా చూస్తూ, నేలను నమ్ముకుని నాగలి పట్టే అన్నదాతలను టార్గెట్ చేస్తూ నకిలీ మాఫియా రెచ్చిపోతోంది. తక్కువ ధర, బంపర్ దిగుబడి, గడ్డి మందును తట్టుకునే రకాలంటూ బురిడీ కొట్టిస్తూ కొన్ని ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్,సీడ్స్ కంపెనీలు డీలర్లు రైతులను నిలువునా ముంచుతున్నారు. ముఖ్యంగా అనుమతి లేని, నిషేధిత నకిలీ పత్తి, వరి, మిర్చి విత్తనాలను గ్రామాల్లో గుట్టుచప్పుడు కాకుండా అంటగడుతూ కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నారు.

లిమోసాల పర్వం: ఎలా బురిడీ కొట్టిస్తున్నారు?

నకిలీ విత్తనాల మాయాజాలం: మార్కెట్లో డిమాండ్ ఉన్న బ్రాండెడ్ కంపెనీల పేర్లను పోలిన నకిలీ ప్యాకెట్లను సృష్టించి విక్రయిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో నిషేధిత "హెచ్‌టీ హెర్బిసైడ్ టోలరెంట్" పత్తి విత్తనాలను అక్రమంగా విక్రయిస్తూ రైతుల జీవితాలతో ఆడుకుంటున్నారు. కల్తీ ఎరువులు పురుగుమందులు: సబ్సిడీ ఎరువులను బ్లాక్ మార్కెట్ తరలించడంతో పాటు, బ్రాండెడ్ పురుగుమందుల్లో కెమికల్స్ మోతాదు తగ్గించి, రంగు నీళ్లను నింపి అమాయక రైతులకు అమ్ముతున్నారు. వీటిని వాడటం వల్ల పంటలకు తెగుళ్లు తగ్గకపోగా, పెట్టుబడి మొత్తం బూడిదలో పోసిన పన్నీరవుతోంది. రశీదులు లేని దందా: పట్టుబడకుండా ఉండేందుకు చాలా మంది స్థానిక వ్యాపారులు విత్తనాలు, ఎరువులు అమ్మినప్పుడు రైతులకు ఎలాంటి పక్కా బిల్లులు లేదా రశీదులు ఇవ్వడం లేదు. పంట చేతికి రాక నష్టపోయాక అడిగితే.. "మాకు సంబంధం లేదు" అంటూ చేతులెత్తేస్తున్నారు.

**బాధితుడైన ఒక రైతు ఆవేదన:**

"ఎంతో ఆశతో అప్పులు తెచ్చి ఎరువులు, విత్తనాలు కొన్నాను. తీరా చూస్తే మొలకలు రాలేదు, పంట మొత్తం పాడైపోయింది. షాపు యజమానిని అడిగితే రశీదు లేదు కదా, ఏం చేసుకుంటావో చేసుకో అంటున్నాడు. పెట్టుబడి పోయింది, అప్పులు మిగిలాయి. ఇప్పుడు మాకు ఆత్మహత్యే శరణ్యమా?"

**అధికారుల తనిఖీలు పీడీ యాక్ట్ హెచ్చరికలు**

ఈ నకిలీ దందాపై ప్రభుత్వం సీరియస్ అయింది. వ్యవసాయ పోలీస్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు రంగంలోకి దిగి విత్తన దుకాణాలు, గోదాములపై విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నాయి. నాసిరకం, నకిలీ ప్రొడక్ట్స్ విక్రయించే వ్యాపారుల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు, వారిపై పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరిస్తున్నారు. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో దళారుల వ్యవస్థ ఇంకా గుట్టుగా సాగుతూనే ఉంది.

# మెట్ పల్లి ఆర్డీవో కి వినతి పత్రం అందజేసిన బీసీ వి ద్యార్థి సంఘ నాయకులు



**మెట్ పల్లి జూన్ 30: (పీపుల్స్ డైరీ) :** జగిత్యాల జిల్లా బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్య క్షుడు జెట్టి నరేంద్ర మాట్లా డుతూ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చినప్పటి నుండి విద్యార్థుల ఫీజుల రియం బర్స్ మెంట్ నిధులను వి డుదల చేయకపోవడంతో నిరుపేద విద్యార్థులు ఇబ్బం ది ఎదుర్కొంటున్నారు. ప్ర భుత్వ విద్యాసంస్థలను భా వి భారత విద్యార్థుల భవి ష్యత్తును కాలరాసే విధంగా ఫీజు రియంబర్స్ మెంట్ ప థకాన్ని తొలగించేందుకు ప్ర యత్నం చేస్తుంది బీసీలకు విద్యను అందని ద్రాక్షల చే స్తున్న ప్రభుత్వ ప్రయత్నా న్ని మానుకోవాల్సిన అవస రం ఎంతైనా ఉంది ప్రభుత్వ ఫీజు రీయింబర్స్ మెంట్ ను విడుదల చేయకపోవడంతో ఉన్నత విద్య కోసం విద్యా ర్థుల తమ కళాశాలలో చది విన సర్టిఫికెట్లను ఫీజు బకా యిలు ఉన్నదంటు కళాశాల నిర్వాహకులు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా డుతున్నారు. ప్రభుత్వం వెం టనే స్పందించి తమకు బకా యి ఉన్న 8వేల కోట్ల ఫీజు రీ యంబర్స్ మెంట్ చెల్లించా లి నిరుపేదలను ఆదుకోవా ల్సిన అవసరం ఎంతైనా ఉందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించని యెడల జులై మాసంలో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాల యువతతో పాటు ఇతర వర్గాలతో కలి సి ఉద్యమ కార్యాచరణ చే పట్టడం జరుగుతుందని బీసీ విద్యార్థి జగిత్యాల జి ల్లా ఉపాధ్యక్షుడు జెట్టి నరేం ద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో బీసీ విద్యార్థి సం ఘం మెట్ పల్లి పట్టణ అధ్య క్షుడు రాజ్ కుమార్ యాద వ్ ,ఎండి ముక్తార్,చరణ్, మహేష్, కారం సాయివర్ధ న్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

పీపుల్స్ డైరీ
వరంగల్
బుధవారం, 1 జూలై 2026
సంపుటి : 18, సంచిక : 116




## నిర్మాణ, కూల్చివేత వ్యర్థాల నిర్వహణపై శిక్షణ

**మట్టెవాడ, జూన్ 30 (పీపుల్స్ డైరీ):** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ (జీడబ్ల్యూఎంసీ), అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఆస్కీ) సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్మాణ (కన్ స్ట్రక్షన్), కూల్చివేత (డిమాలిషన్) వ్యర్థాల నిర్వహణ అంశంపై మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీర్లు, సంబంధిత అధికారులకు ఒకరోజు నాయకత్వ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ఆస్కీ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బి.జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమానికి హనుమకొండ జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయ్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి.వెంకన్న అధ్యక్షత వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రాష్ట్రంలోని 15 మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్లు, ఇంజినీర్లు, టౌన్ ప్లానింగ్ అధికారులు, పారిశుద్ధ్య విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనితారెడ్డి సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం



**మట్టెవాడ, జూన్ 30 (పీపుల్స్ డైరీ):** గ్లోబల్ హ్యూమన్ రైట్స్ అండ్ కరప్షన్ అండ్ కన్జుమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ట్రస్ట్, తెలంగాణ రాష్ట్ర ఎమినెంట్ హానరరీ ప్యాట్రన్‌గా అనురాగ్ హెల్పింగ్ సొసైటీ చైర్మన్, కేయూ పాలకమండలి సభ్యురాలు డాక్టర్ కె.అనితారెడ్డి ఎన్నిక కాబడ్డారు, సమాజానికి అనితారెడ్డి అందిస్తున్న సేవలను గుర్తించి ఈ పదవిని అందించినట్లు సంస్థ ఫౌండర్ చైర్మన్ అడ్వకేట్ డాక్టర్ చక్రవర్తి తెలిపారు. మానవ హక్కుల రక్షణ, లంచాలను అరికట్టడంలో డాక్టర్ అనితారెడ్డి యువతను తీర్చిదిద్దుతున్న తీరు వినియోగదారుడు మోసపోకుండా ఉండేందుకు కల్పిస్తున్న అవగాహన కార్యక్రమాలు చాలా స్ఫూర్తిగా ఉన్నాయని అవి తమ సంస్థకు, సమాజానికి చాలా ఉపయోగపడతాయని నమ్మి కీలకమైన పోస్టును అనితారెడ్డికి ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. డాక్టర్ కె.అనితారెడ్డి మాట్లాడుతూ ఈ పదవి రావడం చాలా సంతోషంగా ఉందని, దీంతో తన బాధ్యత మరింత పెరిగిందన్నారు. మానవ హక్కులకు రక్షణ లేక పోవడం, విపరీతంగా లంచాలు తీసుకోవడం పెరగడం, వినియోగ దారుడు మోసపోవడం, ఇవి భారతదేశం ఇతర దేశాలతో పోలిస్తే చాలా వెనక పడటానికి కారణమని ఆమె అన్నారు. ఈ పదవికి వన్నె తెచ్చేలా హుందాగా పని చేస్తానని అనితారెడ్డి వెల్లడించారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందచేసిన కొండా మురళి



**మట్టెవాడ, జూన్ 30 (పీపుల్స్ డైరీ):** వరంగల్ తూర్పు నియోజక వర్గంలోని శివనగర్ ప్రాంతానికి చెందిన శివరాత్రి వనమాల అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరడం జరిగింది. అట్టి వైద్య ఖర్చుల నిమిత్తం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.60,000 చెక్కును మంజూరు చేయించి మంగళవారం బాధితురాలికి అందించారని కాంగ్రెస్ నగర నాయకులు శ్రీరాం రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరాం రాజేష్ మాట్లాడుతూ తూర్పు నియోజక వర్గంలో ఉన్న ప్రజలకు ఆపద వచ్చిన వెంటనే సహాయం చేయడంలో కొండా దంపతులు ముందు ఉంటారని అన్నారు. కొండా దంపతులు ఉన్నంత కాలం తూర్పు నియోజకవర్గ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉంటారని శ్రీరాం రాజేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దేవర్ల జంప తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసుల్లో యావజ్జీవ శిక్షలు..

### ఆత్మకూరు సిఐ సంతోష్‌కు పోలీస్ కమిషనర్ ప్రశంస




**ఆత్మకూర్, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** రెండు హత్య కేసుల్లో నిందితులకు యావజ్జీవ కారాగార శిక్షలు పడేలా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌వో ఆర్. సంతోష్‌ను పోలీస్ కమిషనర్ మంగళవారం ప్రశంసించి నగదు బహుమతితో సత్కరించారు. 2015లో వర్ధన్నపేట సీఐగా పనిచేసిన సమయంలో రాయపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊకల్ గ్రామంలో జరిగిన హత్య కేసును వేగంగా ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. విచారణ అనంతరం కోర్టు నిందితుడికి యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. అలాగే 2018లో నర్మెట్ట సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఉన్నప్పుడు ఇల్లంద గ్రామంలో జరిగిన హత్య కేసును దర్యాప్తు చేసి నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులోనూ 2026లో నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధించడంతో సమర్థవంతమైన దర్యాప్తుకు గుర్తింపుగా పోలీస్ కమిషనర్ ఎస్‌హెచ్‌వో ఆర్. సంతోష్‌ను అభినందించి బహుమతిని అందజేశారు.

## పేకాట స్థావరంపై దాడి.. 9 మంది అరెస్ట్

**ఆత్మకూర్, జులై 30(పీపుల్స్ డైరీ) :** ఆత్మకూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్దాపూర్ గ్రామంలో నిర్వహించిన ఆకస్మిక దాడిలో పేకాట ఆడుతున్న 9 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది. పోలీసుల వివరాల ప్రకారం.. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎస్ఐ పి. తిరుపతి ఆధ్వర్యంలో లోనే హేమంత్ కుమార్ ఇంటిపై దాడి నిర్వహించారు. తొలుత ఆరుగురిని అదుపులోకి తీసుకోగా, అనంతర దర్యాప్తులో మరో ముగ్గురిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి మొత్తం రూ.4,040 నగదు, 52 ప్లేయింగ్ కార్డులు, ఐదు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మరో నిందితుడు అన్నం నాగరాజు పరారీలో ఉండగా, అతడిని పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. అక్రమ జూద కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

## ఉచిత కంటి శాస్త్ర చికిత్సలు



**చెన్నూరు జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** చెన్నూర్ పట్టణంలో బండారి రాజేశ్వరి ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మణ్ ఆధ్వర్యంలో చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి మండలాలకు చెందిన 20 మంది నిరుపేదలకు ఉచిత కంటి శాస్త్ర చికిత్స చేసినట్లు వైద్యులు పాశం మహేశ్ తెలిపారు. బండారి రాజేశ్వరి ట్రస్ట్ ద్వారా ఇప్పటికే వందలాది ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందన్నారు. నిరుపేదలకు కంటి చూపును అందించడంలో ట్రస్ట్ ముందు వరసలో ఉండడం అభినదనీయమని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు బండారి లక్ష్మణ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పతనమవుతున్న సామ్రాజ్యవాద కార్పొరేట్ ఆర్థిక వ్యవస్థ

### సోషలిస్టు ఆర్థిక వ్యవస్థే సకల సమస్యలకు పరిష్కారం - ఎంసిపిఐ (యు) జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్

**మట్టెవాడ, జూన్ 30 (పీపుల్స్ డైరీ):** నేటి ప్రపంచ పరిణామాలు పరిశీలిస్తే సామ్రాజ్యవాద కార్పోరేట్ ఆర్థిక వ్యవస్థ దానికి నేతృత్వం వహిస్తున్న అమెరికా నాయకత్వం లోని పెట్టుబడి దారీ దేశాలు పతనం అవుతున్న తీరు ప్రపంచం ముందు సోషలిస్టు ఆర్థిక వ్యవస్థ మాత్రమే సరైన ప్రత్యామ్నాయం అని బుజువు చేస్తున్నాయి అని ఎంసిపిఐ (యు) అఖిలభారత ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. మంగళవారం ఓంకార్ భవన్ అండర్ బ్రిడ్జి వరంగల్ ఎంసిపిఐ(యు) జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. అమెరికా ఇరాన్ పై ఇజ్రాయెల్‌తో కలిసి యుద్ధ దాడులు చేసి వేలాది మంది మరణానికి కారణం అవుతూ, ప్రపంచంలో ఆర్థిక వ్యవస్థ కుదేల్ అయి నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పర్యావరణం దెబ్బ తిని వాతావరణ సమతుల్యత లోపిస్తుంది, ఇరాన్ ను లొంగదీసుకోవాలని అమెరికా చేసిన కుయుక్తులు దెబ్బ తిని ప్రపంచం ముందు తలవంచుకుని నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ పరిస్థితుల్లో అలీన విధానాన్ని కోల్పోయి సామ్రాజ్యవాద అమెరికా ముందు మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ తలవంచుకుని విధించిన ఆంక్షలను అమలుకు పూనుకోవడం సిగ్గుచేటని ఆయన అన్నారు. దేశంలో అన్ని ప్రజాస్వామ్య వ్యవస్థలను దెబ్బతీస్తుంది అని దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ అమలు చేస్తుందని,



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్

పౌరసత్వాన్ని రద్దు చేసే కుట్ర లోనే "సర్" పేరుతో ఓటర్ల ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపట్టిందని ఇది పెద్ద కుట్ర అని ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేసే చర్య అని అన్నారు. ఈ ప్రత్యేక పరిస్థితుల్లో దేశంలో కమ్యూనిస్టు వామపక్ష శక్తులు ఐక్యం కావడం తప్ప మరో మార్గం లేదని అందుకు అనుగుణంగా ఎంసిపిఐ(యు) కృషి చేస్తుందని అన్నారు. గత 8 సంవత్సరాలుగా ఎంసిపిఐ(యు)లో భిన్నాభిప్రాయాలు కలిగి విడివిడిగా పని చేస్తున్న నాయకత్వం జూన్ 29వ తేదీన వరంగల్ నగరంలో ఏకీకరణ నిర్మాణ రాష్ట్ర సదస్సు జరిగిందని ఈ సదస్సులో పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కామ్రేడ్ గాదగోని రవిని సదస్సు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. 23 మంది రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుగా, 70 మందితో రాష్ట్ర కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నిక జరిగిందని ఆయన వెల్లడించారు. మీడియా సమావేశంలో నూతన రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, పార్టీ పోలిట్బ్యూరో సభ్యులు కామ్రేడ్ వల్లెపు ఉపేందర్ రెడ్డి, మోర్తాల చందర్ రావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సింగతి సాంబయ్య, పెద్దారపు రమేష్, ఎన్ రెడ్డి హంసారెడ్డి, కన్నం వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యులు నర్రా ప్రతాప్, కర్ర రాజిరెడ్డి, మాలోతు సాగర్, మాస్ సావిత్రి, ముక్కెర రామస్వామి తదితరులు పాల్గొన్నారు

# పీఆర్‌సి వెంటనే ప్రకటించాలి!

### పాఠశాలల కుదింపు ఆలోచనలు విరమించుకోవాలి - టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు, బి. రాజు

**గోవిందరావుపేట, జూన్ 30(పీపుల్స్ డైరీ) :** ఉపాధ్యాయులకు పిఆర్సి వెంటనే ప్రకటించాలని లేకుంటే ఉద్యమం చేపట్టనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యుటిఎఫ్) రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన ములుగు జిల్లా కమిటీ సమావేశానికి అధ్యక్షులు పొడెం సమ్మయ్య అధ్యక్షతన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పస్రాలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి గొప్ప సమ్మారావు మాట్లాడుతూ ప్రభుత్వం 27,000 ప్రభుత్వ పాఠశాలలను 4000 పాఠశాలలుగా కుదించాలనే ఆలోచన విరమించుకోవాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా తగుచర్యలు తీసుకోవాలని, మొదటి దశలో ప్రతి గ్రామపంచాయతీలో ఒక పాఠశాలను ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. నర్సరీ ,కేజీ తరగతులను ప్రవేశపెట్టి, తరగతి ఒక ఉపాధ్యాయుడిని కేటాయించి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు పెంపు దలకొరకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం వెంటనే పీఆర్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పర్యవేక్షణ వ్యవస్థను పటిష్ఠం చేయాలని, పర్యవేక్షణ పోస్టులను వెంటనే భర్తీ చేయుటకు సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బడులను అభివృద్ధి చేయాలని, నూతన ఆవాసాలు పెరిగినందున పాఠశాలలను ప్రారంభించాలని, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం ద్వారా మాత్రమే సమాజంలో అంతరాలు తొలగిపోతాయని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కొరత ఉంది, ఉపాధ్యాయుల అసమతుల్యత , ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ




ప్రైమరీ లేకపోవడం లోపాలు. వీటిని సరిదిద్దేందుకు కృషి చేయకపోవడం శోచనీయమన్నారు. ఎన్నికల ముందు విద్యకు 15% బడ్జెట్ కేటాయిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత మూడవ విడత బడ్జెట్ లో కూడా 8.22% దాటలేదు. యంగ్ ఇండియా, టిపిఎస్ పేరుతో జనాకర్షక పాఠశాలలు కాకుండా ప్రజలందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బి రాజు , జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ వాసుదేవ రెడ్డి, జిల్లా ఆఫీస్ బేరర్లు జె . వెంకట స్వామి, ఎం.వెంకట స్వామి, కె.చెంచయ్య కె.శివరామ్, యస్.పాపారావు, జి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మేడారం అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి





**గోవిందరావుపేట, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** తాడ్వాయి మండల పరిధి మేడారం జాతర అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు, పారిశుధ్య నిర్వహణ, వన మహోత్సవ కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని ములుగుజిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, వన మహోత్సవ కార్యక్రమాలు తదితర అంశాలపై సంబంధిత శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మేడారం హరిత హోటల్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మేడారం పరిసర ప్రాంతాల్లో వన మహోత్సవ కార్యక్రమాలను విస్తృత స్థాయిలో నిర్వహించి, మొక్కలు నాటే కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని అన్నారు. జిల్లా పంచాయతీ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, కార్య నిర్వాహక అధికారులు పరస్పర సమన్వయం తో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. అటవీ శాఖ నర్సరీల నుంచి మొక్కలను అందుబాటులోకి తీసుకువచ్చి నాటేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మేడారం పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి, భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్, ఎం. సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారి, పంచాయతీరాజ్ ఈఈ, మేడారం పూజారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చంద్రుతండాలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

**కేసముద్రం, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** మండలం చంద్రు తండా గ్రామపంచాయతీ పరిధిలో రూ.25.50 లక్షల ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టనున్న ఐదు సీసీ రోడ్ల నిర్మాణ పనులను సర్పంచ్ బానోత్ శ్రీను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా అన్ని అంతర్గత రహదారులను అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమన్నారు. నాణ్యతతో పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## మృతురాలి కుటుంబానికి పరామర్శ



**గోవిందరావుపేట, జూన్ 30( పీపుల్స్ డైరీ) :** మండల పరిధి కాల్వపల్లి గ్రామానికి చెందిన ఆలం కమలమ్మ దశదినకర్మకు హాజరైన మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మృతురాల కుటుంబాన్ని మంగళవారం పరామర్శించిన బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు తాటి కృష్ణ, ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కమలమ్మ చనిపోవడం బిఆర్ఎస్ పార్టీకే తీరని నష్టమని ఆమె కుటుంబానికి పార్టీ అండదండగా ఉంటుందని కృష్ణ అన్నారు. ఆయన వెంట తాడ్వాయి మాజీ ఎంపీపీ కొండూరి నరేష్,పీరీల చలమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రీజన్ బెస్ట్ ప్రెసిడెంట్‌గా కేసముద్రం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్



**కేసముద్రం, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** వరంగల్ నగరంలోని హంటర్ రోడ్డులోని గోల్డెన్ గార్డెన్స్‌లో జూన్ 28 రాత్రి నిర్వహించిన లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ జిల్లా 2025--26 లయనిస్టిక్ ఇయర్ అవార్డ్స్ నైట్ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం అధ్యక్షుడు మామిడి అశోక్‌కు ప్రతిష్ఠాత్మక రీజన్ బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు లభించింది. ఈ అవార్డును జిల్లా గవర్నర్ డాక్టర్ కె. చంద్రశేఖర్ ఆర్య చేతుల మీదుగా అందుకున్నారు. 2025--26 లయనిస్టిక్ ఇయర్‌లో క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాలు, సభ్యుల సమన్వయం, సేవా కార్యక్రమాల సమర్థవంతమైన అమలు, ప్రజలకు అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా తనను ఈ అవార్డుకు ఎంపిక చేయడంలో సహకరించిన రీజినల్ చైర్మన్ (ఆర్‌సీ) దామెర సరేష్, జోన్ చైర్మన్ (జెడ్‌సీ) మాధవపెద్ది వెంకట్ రెడ్డిలకు మామిడి అశోక్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే లయన్స్ క్లబ్ ఆఫ్ కేసముద్రం సభ్యులు, పెద్దలు, వివిధ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరి సహకారమే ఈ గుర్తింపుకు కారణమని పేర్కొంటూ వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ జడ్సీ యర్నం శ్రీరాములు, దాసరి అశోక్, ఎన్.రమేష్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఫ్లెక్సీ ధ్వంసం... గాంధీనగర్‌లో నిరసన

**నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి - రాజ్యాంగ నిర్మాతను అవమానించడం బాధాకరమని బహుజన సంఘాల ఆగ్రహం**

## చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆందోళన



**గణపురం, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ ఫ్లెక్సీని ఓ వ్యక్తి ఉద్దేశపూర్వకంగా ట్రాక్టర్‌తో ఢీకొట్టి ధ్వంసం చేశాడని మంగళవారం బహుజన సంఘాల నాయకులు, గ్రామస్తులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పరకాల భూపాలపల్లి 353 జాతీయ రహదారి గణపురం టీ జంక్షన్ వద్ద ఎస్సీ, ఎస్టీ, బీసీ బహుజనులు కలిసి అంబేద్కర్ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. కాగా ఆదివారం గాంధీ నగర్‌కు చెందిన మంకు శ్రీకాంత్ ట్రాక్టర్‌తో వేగంగా వచ్చి ఫ్లెక్సీని ఢీకొట్టాడని, మొదటిసారి కూలిపోకపోవడంతో ట్రాక్టర్ తో మరోసారి ఢీకొట్టి ఫ్లెక్సీని ధ్వంసం చేశాడు. ఈ ఘటనతో అంబేద్కర్ ను అవమానించినట్లైందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనకు నిరసనగా గాంధీనగర్ సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఆందోళన చేపట్టారు. రాజ్యాంగం ద్వారా ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛ, రిజర్వేషన్లు కల్పించిన మహనీయుడిని అవమానించడం తగదని నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు మంకు శ్రీకాంత్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు శనిగరపు రాజేందర్, డిఎస్పీ జిల్లా నాయకులు కండె రవి, గణపురం అంబేద్కర్ అధ్యక్షులు తిక్క సంపత్, కోడెపాక అనిల్, మైనారిటీ నాయకులు ఎండి సైదులు, పసుల రవి, మేకల ఓంకార్, మండల నాయకులు కుర్రి స్వామి, బెక్కం స్వామి, బోట్ల స్వామి, సెగ్గం అనిల్, బొచ్చు అభిషేక్, ఆటో గోవిందు, ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాంత్‌పై అట్రాసిటీ కేసులు నమోదు చేయాలి

**ప్రజా సంఘాల నాయకుల డిమాండ్**



**చిట్యాల, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలోని భూపాల్ పల్లి పరకాల కూడలి జంక్షన్ వద్ద ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం వేసుకున్న ఫ్లెక్సీ కటౌట్ ఎస్సీ ఎస్టీ బీసీ బహుజనులు ఏర్పాటు చేసుకోగా గాంధీనగర్ గ్రామానికి చెందిన మంకు శ్రీకాంత్ అనే వ్యక్తి అహంకారంతో ట్రాక్టర్ తో ఢీ కొట్టి పడేసి అవమానపరిచినందుకు గాను ఆయన్ను తక్షణమే అరెస్టు చేయాలని అతన్ని దేశద్రోహి గా పరిగణించి కేసు నమోదు చేయాలని ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ జాగృతి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు పుల్ల ప్రేమ్ సాగర్ టీఎస్ ఎంఆర్పిఎస్ నియోజక వర్గ ఇంచార్జ్ శిలపాక హరీష్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల మహేష్ బీసీ ఎస్సి ఎస్టీ జేఏసీ నాయకులు చిట్యాల బన్నీ తాళ్ళపెల్లి రాకేష్ పేట రాజేందర్ రాజకుమార్ అన్వేష్ ఆనంద్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాంత్‌ను తక్షణమే అరెస్టు చేయాలి

**బహుజన సంఘాల నాయకుల డిమాండ్**

**చిట్యాల, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఘన్పూర్ మండలంలోని గాంధీనగర్ వద్ద జరిగిన సంఘటనను నిరసిస్తూ చిట్యాల మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో వివిధ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. భూపాల పల్లి - పరకాల మెయిన్ రోడ్ గాంధీనగర్ కూడలి జంక్షన్ వద్ద ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం వేసుకున్న ఫ్లెక్సీ కటౌట్ ను ఎస్సీ ఎస్టీ బీసీ బహుజనులు ఏర్పాటు చేసుకోగా అహంకారంతో మదమెక్కి ట్రాక్టర్ తో ఢీ కొట్టి పడేసి అవమానపరిచిన గాంధీ నగర్ గ్రామానికి చెందిన మంకు శ్రీకాంత్‌ను తక్షణమే అరెస్టు చేయాలని ఆయన్ను దేశద్రోహిగా పరిగణించి శిక్షిం చాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య బీసీ ఎస్సి ఎస్టీ జేఏసీ భూపాలపల్లి జిల్లా నాయకులు పుల్ల అశోక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంఘటనలు పునరావృతం కావడానికి కారణం దోషులను కఠినంగా శిక్షించక పోవడం వలనే అన్నారు. ఘనపూర్ మండలం లోని గాంధీనగర్ వద్ద జరిగిన సంఘటన పై ఆవేదన వ్యక్తం చేశారు. ఫ్లెక్సీ కులగొట్టిన వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు మరియు దేశద్రోహం కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి రిమాండ్ కు పంపాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వమే చూడాలని అన్నారు. లేనియెడల దశలవారిగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు జన్నె యుగంధర్ మండల నాయకులు గురుకుంట్ల కిరణ్ బీసీ ఎస్సీ, ఎస్టీ జాక్ నాయకులు చిలుముల కృష్ణ పర్లపల్లి వంశీ బొడ్డు పాల్ చరణ్ గిన్నారపు కుమార్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన సీఎస్‌ను కలిసిన కలెక్టర్



**భూపాలపల్లి, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా (సీఎస్) మంగళవారం బాధ్యతలు స్వీకరించిన సంజయ్ జాజును జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మర్యాద పూర్వకంగా కలిశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో జరిగిన ఈ సమావేశంలో కలెక్టర్ రాహుల్ శర్మ నూతన సీఎస్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పరిపాలనకు సంబంధించిన కీలక అంశాలపై సీఎస్ సంజయ్ జాజుతో కలెక్టర్ చర్చించారు. ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల అమలు, జిల్లా అభివృద్ధికి సంబంధించిన పలు విషయాలపై చర్చించారు.

## గాంధీనగర్‌లో వాహనాలు తనిఖీ



**గణపురం, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** వాహనదారులకు హెల్మెట్, బండి కాగితాలు తప్పకుండా ఉండాలని గణపురం ఎస్ఐ-2 రాజశేఖర్ తెలిపారు. మంగళవారం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో వాహనాలను తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వాహనదారులు హెల్మెట్ బండి కాగితాలు లైసెన్స్, తప్పకుండా ఉంచుకోవాలన్నారు, హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరమని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలన్నారు. ద్విచక్ర వాహనం లో ముగ్గురు పోవడం నేరమన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దన్నారు, మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



### రామ్‌నగర్‌లో పోలీసుల

# సమగ్ర తనిఖీలు

**పత్రాలు లేని 20 ద్విచక్ర వాహనాలపై జరిమాన**

**చిట్యాల, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** మండల కేంద్రంలోని రామ్ నగర్ కాలనీ లో మంగళవారం తెల్లవారుజామున చిట్యాల పోలీసులు కార్డాన్ అండ్ సెర్చ్ (సమగ్ర తనిఖీలు) ఆపరేషన్ నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆదేశాల మేరకు రామ్‌నగర్ కాలనీలో పోలీసులు విస్తృతంగా 'కార్డాన్ అండ్ సెర్చ్' నిర్వహించారు. చిట్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ డి మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో ఎస్ఐ పోచంపల్లి సతీష్ ఎస్ఐ-2 రజన్‌కుమార్‌తో పాటు 18 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. కాలనీ మొత్తాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని ఇంటింటికీ వీధివీధికీ క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న 20 ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటి యజమానులకు జరిమానాలు విధించారు. అలాగే కాలనీలో అక్రమ మద్యం విక్రయాలపై నిర్వహించిన తనిఖీల్లో ఓర్సు సారమ్మ అనే మహిళ వద్ద నుంచి ఐదు లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. తనిఖీల అనంతరం కాలనీ వాసులతో నిర్వహించిన సమావేశంలో సీఐ మల్లేష్ యాదవ్ మాట్లాడారు. నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతాభావం పెంపొందించడానికే ఇలాంటి కార్డాన్ అండ్ సెర్చ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ప్రమాదం జరిగిన తొలి గంటలోనే క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించడం ద్వారా ప్రాణాలు కాపాడవచ్చని 'గోల్డెన్ అవర్' ప్రాధాన్యాన్ని వివరించారు. కాలనీల్లో కొత్త వ్యక్తులు లేదా అనుమానాస్పద కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని సీఐ విజ్ఞప్తి చేశారు.



## చెల్పూర్‌లో స్మశానవాటికకు సీసీ రోడ్డు పూర్తి

**ఎమ్మెల్యే గండ్ర సహకారం.. సర్పంచ్ రజిత రవీందర్ చొరవ ఫలితం**

**గణపురం, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా గ్రామ ప్రజలను వేధిస్తున్న స్మశానవాటిక రహదారి సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. స్మశానవాటికకు వెళ్లే దారి అధ్వాన్నంగా ఉండటంతో, ముఖ్యంగా వర్షాకాలంలో బురద, గుంతల కారణంగా అంత్యక్రియలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. మృతదేహాలను తీసుకెళ్లడమే పెద్ద సవాలుగా మారిన సందర్భాలు కూడా ఉండేవని గ్రామస్థులు చెబుతున్నారు. గ్రామ ప్రజల చిరకాల సమస్యను గుర్తించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సహకారంతో గ్రామ సర్పంచ్ కావాటి రజిత రవీందర్ చొరవ తీసుకుని స్మశానవాటికకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి పూర్తి చేశారు. గతంలో పలుమార్లు ప్రతిపాదన వచ్చినా కార్యరూపం దాల్చని ఈ పనిని సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన ఆరు నెలల్లోనే పూర్తి చేయడం విశేషమని గ్రామస్థులు పేర్కొంటున్నారు. సీసీ రోడ్డు అందుబాటులోకి రావడంతో ఇకపై ఎండాకాలం, వర్షాకాలం అనే తేడా లేకుండా స్మశానవాటికకు సులభంగా చేరుకునే అవకాశం ఏర్పడిందని గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గ్రామానికి అత్యంత అవసరమైన మౌలిక సదుపాయాల్లో ఒకటైన ఈ రహదారి నిర్మాణంతో ఎన్నేళ్లుగా కొనసాగుతున్న సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని వారు అభిప్రాయపడుతున్నారు.

## వైటీపీఎస్ ప్రైవేటీకరణ టెండర్ రద్దు చేయాలి

**10వ రోజూ విద్యుత్ ఉద్యోగుల నిరసన**



**గణపురం, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** వైటీపీఎస్ బొగ్గు, బూడిద విభాగాల నిర్వహణను రూ.235 కోట్లవ్యయంతో ప్రైవేట్ సంస్థలకు అప్పగించేందుకు చేపట్టిన టెండర్ ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని మంగళవారం కేటీపీపీలో టీజీపీఈజేఏసీ ఆధ్వర్యంలో 10వ రోజుకు చేరింది. ఈ మేరకు భోజన విరామ సమయంలో విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి ప్రధాన గేటు ముందు నిరసన చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని యూనియన్ల ఇంజినీర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని మాట్లాడుతూ... వైటీపీఎస్ బొగ్గు, బూడిద విభాగాల ప్రైవేటీకరణ వల్ల సంస్థ ప్రయోజనాలు, ఉద్యోగుల భవిష్యత్తు, ప్రజా రంగ విద్యుత్ సంస్థల బలోపేతానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే టెండర్ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. టెండర్ ను రద్దు చేయకపోతే ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమ కార్యక్రమాలు చేపడతమన్నారు. వైటీపీఎస్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా టీజీజెన్కో, ట్రాన్స్కో, రాష్ట్రంలోని అన్ని విద్యుత్ పంపిణీ సంస్థల కార్యాలయాలు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వారు హెచ్చరించారు.

## జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఎంఆర్ఐ యంత్రం ప్రారంభం

**ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**





**చిట్యాల, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన అత్యాధునిక ఎంఆర్ఐ యంత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి వర్చువల్ విధానంలో మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం లాంఛనంగా ప్రారంభించగానే జిల్లా ఆసుపత్రిలో హర్షధ్వానాలు మిన్నంటాయి. నీలం రంగు బెలూన్లతో అలంకరించిన ఎంఆర్ఐ కేంద్రం పండుగ వాతావరణాన్ని తలపించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ 10 ఏళ్ల అధికారంలో ఉన్న పాలకులకు వంద పడకల జిల్లా ఆసుపత్రికి ఒక సిటీ స్కానింగ్ ఒక సిటీ ఎంఆర్ఐ మిషన్ తేవాలన్న ఆలోచ న కూడా రాలేదని ప్రజల ఆరోగ్యాన్ని గాలికొదిలేసి వ్యక్తిగత లాభాల కోసమే పాకులాడారని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చొరవతో సీఎస్ సహకారంతో జిల్లాకు ఎంఆర్ఐ సదుపాయం వచ్చిందన్నారు. ఇది ప్రజల పట్ల ఈ ప్రభుత్వానికున్న చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ఇప్పటివరకు ఎంఆర్ఐ స్కానింగ్ కోసం వరంగల్ కరీంనగర్ వంటి నగరాలకు వెళ్లి వేలాది రూపాయలు ఖర్చు చేసుకోవాల్సిన దుస్థితి జిల్లా ప్రజలకు తప్పిందని ఇకపై పేద మధ్యతరగతి రోగులకు స్థానికంగానే ఉచితంగా అత్యాధునిక ఎంఆర్ఐ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. సీఎం చేతుల మీదుగా సీఎస్ సమక్షంలో ప్రారంభం కావడంతో జిల్లా ప్రభుత్వాసుపత్రికి మహర్దశ పట్టింది. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్ఓ ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్యాధికారులు సిబ్బంది ప్రజాప్రతినిధులు భారీగా పాల్గొన్నారు.

# మానేరు వాగులో విషాదం..

**విద్యుత్ షాక్‌తో చేపల వేట - ఒకరి మృతి - నలుగురు నిందితుల అరెస్ట్**

**చిట్యాల, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** మానేరు వాగులో విద్యుత్ షాక్ ద్వారా అక్రమంగా చేపలు పడుతుండగా ఓ వ్యక్తి మృతి చెందిన ఘటనలో చిట్యాల పోలీసులు వేగంగా స్పందించి నలుగురు నిందితులను మంగళవారం అరెస్ట్ చేశారు. వారిలో ఇద్దరు మైనర్లు ఉండగా మిగిలిన ఇద్దరిని రిమాండ్‌కు తరలించినట్లు చిట్యాల సీఐ డి.మల్లేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం ఈ నెల 28న కాల్వపల్లి గ్రామానికి చెందిన మేకల రాజును అదే గ్రామానికి చెందిన మనుబోతుల రఘుపతి అతని స్నేహితులు కలిసి మానేరు వాగుకు చేపలు పట్టేందుకు తీసుకెళ్లారు. వాగు సమీపంలోని వ్యవసాయ మోటార్ స్టార్టర్ నుంచి అక్రమంగా విద్యుత్ కనెక్షన్ తీసుకుని వైరు ద్వారా నీటిలో కరెంట్ ప్రవహింపజేసి చేపలు పడుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. విద్యుత్ వైరు ఫెయిల్ కావడంతో కరెంట్ లీక్ అయి వైరు లాగుతున్న మేకల రాజుకు తీవ్ర విద్యుత్ షాక్ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే నిందితులు భయంతో మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చి నేరానికి ఉపయోగించిన విద్యుత్ వైరుతో అక్కడి నుంచి పరారయ్యారని పోలీసులు తెలిపారు. ఈ కేసు దర్యాప్తులో భాగంగా మంగళవారం ఉదయం గిద్దెముత్తారం గ్రామ సమీపంలో బెయిల్ కోసం వెళ్తున్న నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన విద్యుత్ వైరును స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితులు తమ నేరాన్ని అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. అరెస్టయిన వారిలో కాల్వపల్లి గ్రామానికి చెందిన మనుబోతుల రఘుపతి (29) భూక్య సమ్మయ్య (60) ఉండగా మరో ఇద్దరు మైనర్లు ఉన్నారు. వాగులు వంకలు చెరువుల్లో విద్యుత్ వైర్లతో చేపలు పట్టడం చట్టవిరుద్ధమే కాక ప్రాణాంతకమని చిట్యాల సీఐ డి మల్లేష్ హెచ్చరించారు. విద్యుత్ లైన్ల నుంచి అక్రమంగా కరెంట్ తీసుకుని చేపల వేటకు పాల్పడితే కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు. ఇలాంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. కేసును త్వరితగతిన ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన పోలీసు సిబ్బందిని సీఐ అభినందించారు.





## అర్హులంతా తమ ఓటు హక్కును నమోదు చేసుకోలి

**కరకగూడెం, జూన్ 30(పీపుల్స్ డైరీ) :** కరకగూడెం మండలం, రఘునాథపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సంపేట కాలనీలో మంగళవారం ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునాథపాలెం మధ్య గుంపులో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలిస్తూ ఓటరు నమోదు, వివరాల సవరణ ప్రక్రియ చేపట్టారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, రఘునాథపాలెం పంచాయితీ ఇంచార్జి. జలగం క్రిష్ణ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఇప్పటికే నమోదైన ఓటర్లు తమ వివరాలను తప్పకుండా ధృవీకరించుకోవాలని కోరారు. ఓటరు జాబితా ఖచ్చితత్వం కోసం ప్రజలు ఎన్నికల సంఘానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ, పంచాయతీ ఇంచార్జి జలగం క్రిష్ణ బిఎల్ఏ సోలం రామకృష్ణ,కాంగ్రెస్ పార్టీ నాయకులు జాడి శ్రీనివాస్, పోలెబోయిన. రాజు,గోగు.రమేష్, గిద్దె బిక్షపతి,స్థానిక ప్రజలు మహిళలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో టిడిపి అభిమానిని పరామర్శించిన పొగాకు జయరాం

### చరవాణి ద్వారా పరామర్శించిన సీఎం చంద్రబాబు



**ఖమ్మం, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు ఇల్లందు నియోజకవర్గ సత్యనారాయణపురం గ్రామం నివాసి బాసాని నాగేశ్వరరావు, గుర్తుతెలియని వాహనంతో రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మం మమత హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నడు విషయం తెలిసి వారిని టిడిపి నాయకులు తెలంగాణ రాష్ట్ర తెలుగు యువత మాజీ అధ్యక్షుడు డా" పొగాకు జైరామ్ చందర్ హైదరాబాద్ నుండి వచ్చి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి టీడీపీ జాతీయ అధ్యక్షులు ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు తో ఫోన్‌లో మాట్లాడించి వారికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు, నాగేశ్వరరావు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వారిని పరామర్శించిన ఖమ్మం టీడీపీ నేతలు కొండబాల కరుణాకర్, కేతినేని హరీష్, ముద్రగడ వంశీ, వనమ వాసు, లీగల్ సేల్ ప్రధాన కార్యదర్శి మల్లెంపాటి అప్పారావు, రాయల కోటేశ్వరరావు, పరిటాల నాగార్జున, యలమంచి శివ చౌదరి, అన్వేష్, చందు, తదితరులు న్నారు.

## సర్వేను పరిశీలించిన డిఐఓ



**ఏన్కూరు జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏన్కూర్ పల్స్ పోలియో కార్యక్రమం–2026 సందర్భంగా మంగళవారం జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ సంపత్ కుమార్ జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ రమణ గారితో కలిసి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏన్కూర్ లో 3 వ రోజు జరిగే ఇంటింటా పోలియో చుక్కల సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిశీలించి వ్యాక్సిన్ స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రం పరిధిలోని హైరిస్క్ ప్రదేశాలను, ఏన్కూర్ బస్ స్టాప్ నందు నిర్వహించిన ట్రాన్సిట్ పాయింట్ నందు జరిగే పోలియో చుక్కల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ బాల కృష్ణ మాట్లాడుతూ ఏన్కూరు మండలంలో మొత్తం 2282 పిల్లలకు గాను 2265 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరిగిందని మొత్తం 99.65% శాతం మంది పిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు వివరించారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు

# ఇల్లందు మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన

## తిలక్ నగర్, పొలారం గ్రామాల్లో ఎస్ఐఆర్ ప్రక్రియపై కాంగ్రెస్ శ్రేణులకు దిశానిర్దేశం

**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు ఇల్లందు శాసనసభ్యులు శ్రీ కోరం కనకయ్య ఇల్లందు మండలంలోని తిలక్ నగర్, పొలారం గ్రామాల్లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఓలు, బి ఎల్ ఎలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల సంఘం అందిస్తున్న ఫారాలను ఓటర్లకు పంపిణీ చేశారు. ఫారాలను ఎలా పూరించాలి, వాటి ప్రాముఖ్యత ఏమిటి అనే విషయాలను ప్రజలకు వివరించి, ప్రతి అర్హుడైన ఓటరు ఈ ప్రక్రియలో తప్పనిసరిగా భాగస్వామి కావాలని సూచించారు. అనంతరం కొమరారం గ్రామంలో ప్రజా ప్రభుత్వం నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తికావడంతో లబ్ధిదారులు భుక్యా ప్రవళిక, కోరం రమాదేవి కుటుంబాల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వం పేదల



సొంతింటి కలను సాకారం చేస్తోందన్నారు. తదుపరి కొమరారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే, వైద్య సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఆసుపత్రిలో అవసరమైన మందులు ఎల్లప్పుడూ తగిన నిల్వలో ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ చైర్మన్



బాలోత్ రాంబాబు, కాంగ్రెస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎట్టి హరికృష్ణ, మండల అధ్యక్షుడు మండల రామ్ మహేష్, సర్పంచులు సంఘం గౌరవఅధ్యక్షులు పాయం స్వాతి, తిలక్ నగర్ సర్పంచ్ దానసరి స్రవంతి పోలవరం ఉప సర్పంచ్ ధారావత్ చంద్రశేఖర్, సర్పంచులు వల్లల మంగమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూనమ్ సురేందర్, మూతి కృష్ణ, తాటి బిక్షం, కల్తి పద్మ, తార చంద్, పాయం కృష్ణ ప్రసాద్, కాకాటి భార్గవ్, వడ్ల శ్రీను, వట్టం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సీఎంఓఏఐ అధికారుల పోరాటానికి మద్దతు




**ఇల్లందు (భద్రాద్రి కొత్తగూడెం) జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** తమ సమస్యల పరిష్కారం కోసం ఇల్లందు జీఎం కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేపట్టిన సింగరేణి సిఎంఓఏఐ అధికారులను బిఆర్ఎస్ పార్టీ, టీబీజీకేస్ నాయకులు కలిసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, టీబీజీకేఎస్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎస్. రంగనాథ్ మాట్లాడుతూ, వేతన సవరణలో భాగంగా చెల్లించాల్సిన పిఆర్పి గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉండటంతో అధికారులు ఆందోళన బాట పట్టడం సింగరేణి చరిత్రలోనే తొలిసారన్నారు. సింగరేణి వేల కోట్ల లాభాల్లో అధికారుల కృషి కూడా కీలకమని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్మికులతో పాటు అధికారులకు కూడా పిఅర్పి చెల్లింపులు సక్రమంగా జరిగాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు చెల్లించాల్సిన పి ఆర్ పి ని ఇప్పటికీ విడుదల చేయకుండా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. సింగరేణిలో అధికారులు, కార్మికులు వేర్వేరు కాదని, తెలంగాణ సాధన కోసం జరిగిన సకల జనుల సమ్మెలో అధికారులు కూడా కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అధికారుల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు వారి పోరాటానికి భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్), టీబీజీకేస్ సంపూర్ణ మద్దతుగా నిలుస్తాయని, సింగరేణి కార్మికులందరూ కి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేస్ వైస్ ప్రెసిడెంట్ హాఫర్, బిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ నబీ, గాజీ, వసంతరావు, రామ్‌లాల్, గడ్డి శ్రీను, మునిగంటి శివ, బజారు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మూడేళ్లుగా పెండింగ్‌లోనే

## బర్లగూడెం-ముత్తారం రోడ్డు నిర్మాణం



**కరకగూడెం, జూన్ 30(పీపుల్స్ డైరీ) :** మండలంలోని బర్లగూడెం నుంచి ముత్తారం వరకు రోడ్డు నిర్మాణం గత మూడేళ్లుగా పెండింగ్‌లో ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. గ్రావెల్, చిప్స్ వేసిన తర్వాత బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ మధ్యలోనే పనులు నిలిపివేశాడు. తారు వేయకుండా చిప్స్ లెవల్‌లోనే వదిలేశారు. అసంపూర్తిగా ఉన్న రోడ్డుతో ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై బురద లేకపోయినా చిప్స్‌పై ప్రయాణం చేయాలంటే బైక్‌లు స్కిడ్ అయ్యి ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు. చిన్న వర్షానికే చిప్స్ జారిపోయి ద్విచక్ర వాహనదారులు కిందపడి గాయాలపాల వుతున్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు సైతం రాలేని పరిస్థితి ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పెండింగ్ బిల్లులు విడుదల చేసి తారు రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని బర్లగూడెం, ముత్తారం ప్రజలు కోరుతున్నారు. బర్ల గూడం గ్రామానికి చెందిన రైతు పోలేబోయిన నరసింహా రావు మాట్లాడుతూ రోడ్డు పనులను మధ్యలోనే వదిలేయడంతో పొలాలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బంది పడుతున్నాం అని,పండించిన పంట ను మార్కెట్ కు తీసుకెళ్లంటే తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాశీ అని అన్నారు.. ఎమ్మెల్యే చొరవ తీసుకోని ఈ రోడ్డు పూర్తి చేయాలన్నారు

## ఉద్యోగ విరమణ పొందిన అధికారులకు సన్మానం



**ఖమ్మం, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో అడిషనల్ డీసీపీ రామానుజం, సిసిఆర్బీ ఏసీపీ సాంబరాజు, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సిఐ సర్వయ్య, ఆర్ఐలు కామరాజు, నాగుల్ మీరా, అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## బాలికల పాఠశాలను సందర్శించిన స్టేట్ ఆడిటర్



**ఏన్కూరు, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలను రాష్ట్ర విద్యా శాఖ నుండి ఏర్పాటుచేసిన సోషల్ ఆడిటర్ చైతన్య కుమార్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల వసతులు, వంటగది, తరగతి గదులు, త్రాగునీటి తదితర సమస్యలపై పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లక్ష్మాని అడిగి తెలుసుకున్నారు. పాఠశాల నిధుల వినియోగం ఆయన పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు వరకు ఈ తనిఖీలు ప్రతి పాఠశాలలో జరుగుతాయని ఆయన తెలిపారు.పాఠశాలలో విద్యార్థుల శాతాన్ని మరింత పెంచాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి భూక్య లచ్చిరాం ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు చంద్రిక, నిర్మల, చైతన్య, సత్యవతి, లత, నాగమణి, సదా కోన్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆకస్మిక తనిఖీ





**ఏన్కూర్ జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** మూల పోచారం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మంగళవారం వైరా గిరిజన సంక్షేమ సహాయ అధికారి (ఏటీడీవో) పి.రమేష్ ఆకస్మికంగా తనఖీ నిర్వహించారు. మధ్యాహ్న భోజన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించి,మెను అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాల శుభ్రత,స్టోర్ రూమ్ లో నిత్యవసర సరుకుల నిల్వ, స్టాక్ రిజిస్టర్, పాఠశాల రికార్డులను పూర్తిగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు చేసి పీరియడ్ ప్లాన్, లెసన్ ప్లాన్, అకడమిక్ క్యాలెండర్ ను అమలు చేయాలని ఉపాధ్యాయులను సూచించారు.అలాగే పాఠశాలలో సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.నాగరాజు, డిప్యూటీ వార్డెన్ డిఎస్. నాగేశ్వరరావు, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువ నాయకత్వానికి కాంగ్రెస్ పార్టీ గుర్తింపు

### టీపీసీసీ ఓబీసీ విభాగం ఖమ్మం జిల్లా పరిశీలకుడిగా చరణ్ గౌడ్ నియామకం



**కేసముద్రం, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** టీపీసీసీ ఓబీసీ విభాగం ఖమ్మం జిల్లా పరిశీలకుడిగా పెరుమాండ్ల చరణ్ గౌడ్ నియామకమయ్యారు. ఈసందర్భంగా పెరుమాండ్ల చరణ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఓబీసీ విభాగం ఖమ్మం జిల్లా పరిశీలకుడిగా నన్ను నియమించడం పట్ల భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యంగా టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ ఓబీసీ విభాగం అధ్యక్షుడు, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, రాష్ట్ర సమన్వయకర్తలు డా. కేతూరి వెంకటేష్, జూలూరు ధనలక్ష్మికి ప్రత్యేక ధన్యవాదాలు. నా కృషిని, నిబద్ధతను గుర్తించి చిన్న వయస్సులోనే జిల్లా పరిశీలకుడు వంటి కీలకమైన బాధ్యతను అప్పగించడం కాంగ్రెస్ పార్టీ యువతపై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని అన్నారు.

# చిన్నారి రాంసాయి నటన అద్భుతం

## సినిమా డైరెక్టర్ నేరెళ్ల దేవేందర్

**వెంకటాపూర్, జూన్ 30 (పీపుల్స్ డైరీ) :** ఫైన్ స్టూడియో బ్యానర్‌పై రూపొందుతున్న "ప్రొడక్షన్ నెం. 2 సినిమా చిత్రీకరణలో భాగంగా గత కొంతకాలంగా వెంకటాపూర్ మండలంలోని పలు గ్రామాలలో సినిమా షూటింగ్ జరుగుతుంది. ముఖ్యంగా హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో గల పురాతన కట్టడమైన గడి వద్ద, వెంకటాపూర్ మండలంలోని నందిపాడు గ్రామాల్లో సినిమా కి సంబందించిన ముఖ్య సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. అందులో హీరో చిన్నప్పటి క్యారెక్టర్ చేస్తున్న హన్మకొం డలోని బాలసముద్రానికి చెందిన ఐదవ తరగతి విద్యార్థి కోడిపాక రామ్ సాయి అద్భుతంగా నటిస్తున్నాడని చిత్ర నిర్మాత నేరెళ్ల దేవేందర్ తెలిపారు. మంగళవారం మండలంలోని జవహర్ నగర్ గ్రామ సమీపంలో గల నందిపాడు వద్ద చిత్ర నిర్మాణం లో భాగంగా తీసిన కొన్ని సన్నివేశాల్లో చైల్డ్ ఆర్టిస్ట్ రామ్ సాయి అద్భుత నటనను ప్రదర్శించి ఆర్టిస్టులతోపాటు చూపరుల



మనసు గెలుచుకున్నాడు. ఈ క్రమంలో చిత్ర నిర్మాత నేరెళ్ల దేవేందర్ మాట్లాడారు. సినిమా నిర్మాణంలో భాగంగా హీరో అజయ్ చిన్నప్పటి క్యారెక్టర్ నిమిత్తం ఆడిషన్ నిర్వహించి హన్మకొండలోని బాలసముద్రంకు చెందిన కోడిపాక రామ్‌సాయిని ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎలాంటి ఎక్స్పీరియన్స్ లేకున్నప్పటికీ రామ్ సాయి సింగిల్ టేక్ లో డైలాగులు చెప్పడంతో పాటు చూపరులనులను ఆకట్టుకునే విధంగా అద్భుతంగా నటిస్తున్నారని పేర్కొన్నారు. రామ్ సాయి కి మంచి భవిష్యత్తు ఉంటుందని నిర్మాత ఈ సందర్భంగా



కొనియాడారు. అదేవిధంగా సినిమా నిర్మాణం 50% పూర్తయిందని ఆయన వెల్లడించారు. మరో నెల రోజులపాటు ములుగు జిల్లాలోనే చిత్ర నిర్మాణం కొనసాగుతుందని, మా యూనిట్కు సహకరిస్తున్న ములుగు జిల్లా ప్రజలందరికీ ఆయన సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో సినిమా ప్రొడ్యూసర్ వేణు యాదవ్, హీరో అజయ్ – ,హీరోయిన్ అశ్విత లతో పాటు మూవీ డైరెక్టర్ నేరెళ్ల దేవేందర్, కో డైరెక్టర్ ఆర్య అరవింద్, లిరిక్స్ రైటర్ రాజ్ కుమార్, మూవీ ఎడిటర్ యూనిక్, డిఓపి తరుణ్, అసిస్టెంట్ డైరెక్టర్ లోకేష్, ప్రొడక్షన్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గౌతమ్, యూనిట్ సభ్యులు సిద్దు, రఘు, రాహుల్, రఘుపతి, శ్రీనాథ్,లోకేష్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **KONDAPARTHI KIRAN,** PRINTED AT RATNA GRAPHICS, 2-3-703/7, THIRUMALA NAGAR COLONY, OPP : POLICE LINE, AMBERPET, HYDERABAD, TELANGANA - 500013, PUBLISHED AT H.NO. 3-4-396, NEW RAYAPURA, HANAMKONDA, WARANGAL, TELANGANA - 506001.
**EDITOR : KONDAPARTHI KIRAN.RNI NO: TEL/TEL/2009/28544, CELL:9493019044,** e-mail : peoplesdairydaily@gmail.com